# ది క్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక

సోమవారం, ఏప్రిల్ 13, 2026 | సంపుటి - 20 | సంచిక 210 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## బాలీవుడ్‌లో విషాదం

### దిగ్గజ గాయని ఆశా భోంస్లే మృతి



భారతీయ సంగీత ప్రపంచంలో ఒక అద్భుత స్వర శకం ముగిసింది. దిగ్గజ గాయని, పద్మ విభూషణ్ గ్రహీత ఆశా భోంస్లే (92) ఆదివారం మధ్యాహ్నం కన్ను మూశారు. శనివారం సాయంత్రం తీవ్రమైన అలసట, ఛాతీ ఇన్ఫెక్షన్‌తో ముంబైలోని బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చేరిన ఆమె, పరిస్థితి విషమించడంతో ఐసీయూలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. తొలుత ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని వార్తలు వచ్చినప్పటికీ 2లో



## పార్లమెంట్‌లో మహిళా ప్రాతినిధ్యం పెరగాల్సిందే

### బిజెపి కేంద్రమంత్రి బండిసంజయ్

హైదరాబాద్: పార్టీలు మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకుంటే చరిత్ర హీనులవుతారు అని బిజెపి కేంద్రమంత్రి బండిసంజయ్ తెలిపారు. పార్లమెంట్‌లో మహిళా ప్రాతినిధ్యం పెరగాల్సిందేనని అన్నారు. ఈ సందర్భంగా బండి మీడియాతో మాట్లాడుతూ..తెలంగాణ అసెంబ్లీలో 60 మంది మహిళలకు అవకాశాలు లభిస్తాయని, మహిళలు ఆశలు, ఆకాంక్షలకు మహిళా రిజర్వేషన్ బిల్లని బండి తెలియజేశారు.

తరువాయి 2లో

## తుక్డే తుక్డే గ్యాంగ్‌ను పార్లమెంట్‌కు

# పంపుతున్న టీఎంసీ

## మే 4 తర్వాత మాదే ప్రభుత్వం

### రాజకీయ వాతావరణంలో మార్పు అవసరం

### తీవ్ర అవినీతి, హింస, బెదిరింపు రాజకీయాలతో వంటివి టీఎంసీ విధానం

### రాష్ట్ర రాజకీయ వాతావరణంలో మార్పు అవసరమని ప్రధాని పిలుపు



సిలిగురి : బెంగాల్‌లో 15 ఏళ్ళుగా అధికారంలో ఉన్న టీఎంసీ తీవ్ర అవినీతి, హింస, బెదిరింపు రాజకీయాలతో అవకతవకల పాలన సాగించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాజకీయ హింస, ప్రతిపక్ష కార్యకర్తలను బెదిరించడం, భయోత్పాత వాతావరణం సృష్టించిందని చెప్పారు. విపక్ష కార్యకర్తలను లక్ష్యంగా చేసుకోవడం, కొన్ని సందర్భాల్లో హత్యలు చోటుచేసుకున్నాయని, ఇలాంటి చర్యలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కావని అన్నారు. ఈ పరిస్థితి ఇంకెంతోకాలం సాగదని, రాష్ట్ర రాజకీయ వాతావరణంలో మార్పు అవసరమని ప్రధాని పిలుపునిచ్చారు. 'టీఎంసీ వాళ్లు జాగ్రత్తగా వినాలి. మే 4 తర్వాత రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తుంది. గత 15 ఏళ్లుగా టీఎంసీ ప్రతీ చర్యకు, ప్రతీ పైసాకు సమాధానం చెప్పుకోవాల్సి వస్తుంది. బెదిరించడం, భయోత్పాతం సృష్టించడం, రాజకీయ హింస

తరువాయి 2లో



### కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణపై

## శరవేగంగా చర్యలు

### కాళేశ్వరం బ్యారేజీలపై మంత్రి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం

హైదరాబాద్ : కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనులపై తమ ప్రభుత్వం శరవేగంగా చర్యలు చేపట్టిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులు త్వరితగతిన పూర్తి చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ సచివాలయంలో కాళేశ్వరం బ్యారేజీలపై మంత్రి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు అంశాలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. బ్యారేజీల్లో తీవ్రమైన లోపాలని ఎన్డీఎస్ఏ అధికారులు గుర్తించారని తెలిపారు. 2027 నుంచి 2028 వరకు బ్యారేజీల పునరుద్ధరణ పనులు పూర్తి చేస్తామని అన్నారు. 45 రోజుల పరీక్షలు ఉంటాయని తెలిపారు. స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేస్తామని..

తరువాయి 2లో

## శాంతి చర్చలు

# విఫలం

### హోర్ముజ్‌లో అన్ని నౌకల్ని అడ్డుకోండి..

### అమెరికా నౌకాదళాన్ని ఆదేశించిన ట్రంప్!



వాషింగ్టన్/ఇస్లామాబాద్: పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు మళ్లీ కమ్ముకున్నాయి. అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలం కావడంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా సంచలన నిర్ణయం తీసుకున్నారు. హోర్ముజ్ జలసంధి లోకి ప్రవేశించే అన్ని నౌకలను అడ్డుకోవాలని అమెరికా నౌకాదళాన్ని ఆయన ఆదేశించారు. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో రెండు రోజుల పాటు జరిగిన శాంతి చర్చలు ఎటువంటి ఫలితం లేకుండా ముగిసిన సంగతి తెలిసిందే.

తరువాయి 2లో

## ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి



తెలంగాణలో ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 9.5 లక్షల మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలు రాశారు. ఈ ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు. ఫస్టియర్‌లో 3,23,807 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. ఫస్టియర్‌లో బాలికలు 74.4%, బాలురు 57.69% ఉత్తీర్ణత సాధించారు. 2

## క్యాతనపల్లిలో ప్రజాస్వామ్యం

# గెలిచింది

### సీఎం రేవంత్‌కు దమ్ముంటే బామ్మర్దిపై విచారణ చేపట్టాలి

### మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ కార్యకర్తలతో కేటీఆర్



మంచిర్యాల : మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం క్యాతనపల్లిలో నీచ రాజకీయం చేశారంటూ కాంగ్రెస్ నేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఆదివారం మంచిర్యాలలో జిల్లా పార్టీ నేతల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో తమ పార్టీకి సంపూర్ణ మెజారిటీ ఉన్నా మంత్రి వివేక్ అడ్డంకులు సృష్టించారని విమర్శించారు. ఒక్క మున్సిపాలిటీ కోసం మంత్రి వివేక్ అహం దెబ్బతిందన్నారు. దాడులు, అక్రమ కేసులు, అరెస్టులతో భయపెట్టాలని చూశారని కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆయన నిప్పులు చెరిగారు.

తరువాయి 2లో



### పంట మార్పిడి చేయమంటాడు..

## చేస్తే కొనడు

### సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ధ్వజం

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఇబ్బంది పడుతున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు మండి పడ్డారు. రైతుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నదని.. పంట కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను హరీశ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. పంట కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు.

తరువాయి 2లో



### రక్త చరిత్రే రాజనీతి అని

## వైసీపీ భావిస్తోంది

### సొంత వారినీ వదలని చరిత్ర వైసీపీది

### వంగవీటి రంగాపై మాట్లాడే అర్హత లేదన్న మంత్రి నిమ్మల

అమరావతి: మంత్రి నిమ్మల రామానాయుడు వైసీపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రక్త చరిత్రనే రాజకీయంగా మార్చుకుని వైసీపీ రాజకీయాలు చేస్తోందని ఆయన ఆరోపించారు. ఉగ్రవాదాన్ని మించిన ఉన్మాదంతో వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విధ్వంసం, వినాశనాలతో కూడిన మహిళా, యువజన విధానాలను వైసీపీ రూపొందించిందని నిమ్మల మండిపడ్డారు. 2లో



## విశాఖకు మరింతగా ఐటి

## పెట్టుబడులు పెరిగే అవకాశం

**మంత్రి నారా లోకేష్**

అమరావతి: అంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో క్వాంటమ్ ఏర్పాటు చిన్న చిన్న అడుగులు కాదని.. ఓ మహత్తర ముందడుగని ఆ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అన్నారు. సిఎం చంద్రబాబు దూరదృష్టి ప్రతి రోజుసి మమల్ని ఆశ్చపరుస్తునే ఉంటుంతని తెలిపరు. ఐటి దిగ్గజం ఐబిఎంకు విశాఖకు స్వాగతం పలుకతూ ఎక్స్ పోస్ట్ పెట్టారు. ఐబిఎం కార్యకలాపాలు ప్రారంభమవుతున్న సంకేతాలతో విశాఖ నగరానికి ఐటి పట్టుబడులు మరింతగా పెరిగే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. విశాఖ ఐటి హబ్‌గా మరింత బలపుడుతోందని ధీమా వ్యక్తం చేశారు.

## వైద్య రంగంలో

# సమూల మార్పులు



**మంత్రి సత్య కుమార్**

విశాఖపట్నం : తమ ప్రభుత్వం వైద్యరంగంలో సమూల మార్పులు తీసుకువస్తోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ (వీఱఅఱర్వతీ ూఖ్ఝ ఖబఝఖీతీ్‌ఖ్ఝఖజ) వ్యాఖ్యానించారు. ప్రభుత్వంతో పాటు వివిధ సంస్థలు ప్రజల ఆరోగ్యం కోసం కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. ఏపీలో ఆరోగ్యశాఖను మరింత పటిష్ఠం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఆదివారం విశాఖపట్నంలో గెయిల్ ఆర్థిక సహాయంతో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీలో డయగ్నోసిస్ సేవలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడారు. 2లో

# బాలీవుడ్‌లో విషాదం

ఆదివారం మధ్యాహ్నం ఆమె కుమారుడు ఆనంద్ భోంస్లే మరణవార్తను అధికారికంగా ధృవీకరించారు. ఎనిమిది దశాబ్దాల పాటు 20కి పైగా భాషల్లో వేల పాటలతో కోట్లాది మందిని అలరించిన ఆమె మరణంతో బాలీవుడ్ సహా భారతీయ చిత్ర పరిశ్రమ తీవ్ర దిగ్భ్రాంతికి లోనైంది. దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, భారతరత్న లతా మంగేష్కర్ సోదరి అయిన ఆశా భోంస్లే అంతిమ సంస్కారాలు సోమవారం ముంబైలోని శివాజీ పార్క్‌లో పూర్తి ప్రభుత్వ అధికారాలతో నిర్వహించనున్నారు. ఆమె మృతికి పలువురు ప్రముఖులు సంతాపం తెలియజేస్తూ, సంగీత ప్రపంచం ఒక ధ్రువతారను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణపై శరవేగంగా చర్యలు

వారానికి రెండుసార్లు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఎల్ అండ్ టీ సహా సంస్థలకు క్యాంపులు రీ-ఆక్టివేట్ చేయాలని ఆదేశించారు. అన్ని పరీక్షలు సంయుక్తంగా నిర్వహించాలని అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచనలు చేశారు.

# క్యాతనపల్లిలో ప్రజాస్వామ్యం గెలిచింది

బీఆర్ఎస్ నేత బాల్క సుమన్‌ను ఆదిలాబాద్ జైలులో పెట్టి ఇబ్బంది పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నేతలు ఇంత చేసినా.. ఈ మున్సిపాలిటీని కైవసం చేసుకున్న బీఆర్ఎస్-సీపీఐ నేతలకు అభినందనలు తెలిపారు. వివేక్ ఫోన్ చేసి అడుక్కుంటే మున్సిపాలిటీని వదిలేసే వాళ్ళమని కేటీఆర్ వ్యంగ్యంగా అన్నారు. ఆదిలాబాద్ సభలో సీఎం రేవంత్ రెడ్డి తక్కువ స్థాయి మాటలు మాట్లాడారని కేటీఆర్ విమర్శించారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు ఏమయ్యాయో చెప్పాలంటూ ఈ సందర్భంగా సీఎం రేవంత్‌ను ఆయన డిమాండ్ చేశారు. సింగరేణిని సీఎం రేవంత్ రెడ్డి బావమరిది నడుపుతున్నాడని ఆరోపించారు. సింగరేణిలో ఎవరైనా టెండర్ వేయాలంటే దేశంలో ఎక్కడా లేని విధంగా సైట్ విజిట్ సర్టిఫికెట్ పెట్టారని తెలిపారు. మాట వినని కాంట్రాక్టర్లకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. సీఎం బామ్మర్ది సృజన్ రెడ్డి ఇదంతా చేస్తున్నారని విమర్శించారు. సింగరేణి వారసత్వ ఉద్యోగాలపై ఏసీబీ విచారణ కాదు.. సీఎం రేవంత్‌కు దమ్ముంటే బామ్మర్దిపై విచారణ చేపట్టాలని కేటీఆర్ సవాల్ విసిరారు. సింగరేణి మెడికల్ బోర్డు వెంటనే పెట్టాలని.. లేకుంటే ఆ కార్యాలయాన్ని ముట్టడిస్తామని రేవంత్ ప్రభుత్వాన్ని కేటీఆర్ హెచ్చరించారు. ప్రతి బొగ్గు గనిలో అగ్గి పుట్టిస్తామన్నారు. కత్తి కాంగ్రెస్‌కు ఇచ్చి మమ్మల్ని కోట్లాడమంటే ఎలా అని ప్రజలను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలను నిలదీయాలంటూ ఆయా నియోజకవర్గ ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కేసీఆర్ చెప్పినట్టుగానే భస్మాసుర హస్తం అయిందని గుర్తు చేశారు. సింగరేణిలో మెడికల్ బోర్డు పెట్టి ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటామని స్పష్టం చేశారు. టీబీజీకేఎస్, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని ప్రకటించారు. సింగరేణిలో సీఎం రేవంత్ రెడ్డి దోపిడీ చేస్తుంటే బీజేపీ నేతలు మాత్రం స్పందించడం లేదని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌ను బీజేపీ కాపాడుతోందని ఆరోపించారు. సీఎం బావమరిదికి కేంద్ర ప్రభుత్వ పథకాల టెండర్లు వస్తున్నాయని చెప్పారు. బీజేపీ ఎంపీలకు రేవంత్ రెడ్డి కాంట్రాక్ట్‌లు ఇస్తున్నారని విమర్శించారు. ఒకరికొకరు సహకరించుకుంటూ ఈ అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. తెలంగాణలో ఆర్ఆర్ టాక్స్ నడుస్తుందని.. ప్రధాని మోదీ చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ సీఎం రేవంత్ రెడ్డిపై ప్రధాని మోదీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఈ సందర్భంగా కేటీఆర్ సందేహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం వల్ల దేశంలో అధిక స్థాయిలో వరి పండిందన్నారు. దీనిపై కాళేశ్వరంను కూలేశ్వరం అన్న సన్నాసులు సమాధానం చెప్పాలంటూ కాంగ్రెస్ నేతలపై పరోక్షంగా విమర్శించారు. నేడు వ్యవసాయం దెబ్బ తిందని.. ప్రాణహిత-ప్రాజెక్టుపై తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని ప్రశ్నించారు. డీపీఆర్ కాలేదు.. మహారాష్ట్ర అనుమతి ఇవ్వలేదు.. బడ్జెట్‌లో కేవలం రూ.54 కోట్లు కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీ చాలని నిధులతో ఇంకా ఎన్నాళ్ళు ప్రజలను మోసం చేస్తారని ప్రశ్నించారు. సింగరేణిలో మళ్ళీ టీబీజీకేఎస్‌ను గెలిపించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. మీ అన్ని సమస్యలు పరిష్కరిస్తామని వారికి కేటీఆర్ హామీ ఇచ్చారు.

# కష్టాల కడలిలో కరెంటు కార్మికులు

'ఎగిరెగిరి దంచినోడికి అదే కూలి.. ఎగరకుండా దంచినోడికి అదే కూలి' అన్నట్లు ఎసిలో కూర్చునోళ్లకు అదే కూలి. ఎండనక, వాననకా, రాత్రనక, పగలనక కరెంటు కోసం చెట్లు పుట్టలు ఎక్కెటోళ్లకు అదే కూలి, కాదు అంతకన్నా తక్కువ కూలీ అదేంది అనుకుంటున్నారా ఇది నిజం. కింద కూసోని పని చెప్పేటోళ్లకు పైసలెక్కువ, అదే కరెంటు స్తంభాలెక్కి పనిచేసే కార్మికులకు తక్కువ జీతం, ఎక్కువ శ్రమ, గ్యారెంటీలేని జీవితం ఎప్పుడు ఏమవుతుందో అర్థంకాని పరిస్థితి ఇన్ని ఇబ్బందులను తట్టుకొని కూడా శ్రమిస్తున్నారంటే నిజానికి కరెంటు కార్మికులకు మనం సెల్యూట్ చేయాల్సిన అవసరం ఉంది. ఒక పది నిమిషాలు కరెంటు పోతే మనం అల్లాడిపోతం, అంతేకాదు మనం 12 గంటలు డ్యూటీ చేస్తేనే అయోమయం అయిపోతాం. మరి అలాంటిది కరెంటు కార్మికుల పరిస్థితి ఎప్పుడైనా చూశారా? మన దేశంలో ఎక్కువ కష్టపడేది ఎవరంటే మొదటగా సైనికులు, ఆ తర్వాత పోలీసులు, కరెంటు కార్మికులు కూడా అత్యధికంగా శ్రమించేవారే. ఇందులో ఎలాంటి సందేహం లేదు. ఎండైనా, వానైనా, రాత్రైనా ప్రమాదకరమైన పరిస్థితుల్లో విద్యుత్ స్తంభాలెక్కి పని చేయడం చిన్న విషయం కాదు. ఒక్క చిన్న తప్పిదం జరిగినా ప్రాణానికి ముప్పు. అయినా కూడా వాళ్లు పనిచేస్తూనే ఉంటారు, ఎందుకంటే సమాజం నడవడానికి వాళ్ళు చేయడం ఎంతో అవసరం లేదంటే అంత చీకటిమయం. మరి అంత శ్రమించేవారికి జీతం ఎందుకు తక్కువ అనుకుంటున్నారా అదే మరి సమస్య ఇక్కడ మనం అర్థం చేసుకోవాల్సింది. 'ఒక గుడ్డివాడికి చూపు రాగానే మొట్టమొదట విసిరేసేది అప్పటివరకు సహాయపడిన చేతికర్రనే' అన్నట్లు ఓడిపోయినా నాయకులకు, గెలిచినా నాయకులకు కరెంటు కార్మికులు చేతికర్రలాంటోళ్ళు వాళ్ళకి పదవి రాగానే కరెంటు కార్మికులను కంటికి కనపడకుండా తిరుగుతారు. అప్పటిదాకా మేము ఉన్నాం మీకు అది చేస్తాం ఇది చేస్తాం అన్నోళ్లే ఆఖరికి ఏమి చేయలేని పరిస్థితి. ఈ కార్మికుల కష్టాలు ఎవరికీ చెప్పుకోవాలో అర్థంకాక కకావికలం అవుతున్నారు. మరిన్ని కనుగొనండి రాజకీయ విశ్లేషణ కోర్సులు వార్తాపత్రిక చందా లైఫ్ స్టైల్-చాశ్రీంశీ =ఘుఃు - వీడుతున్న ఆక్రమణల చెర కెసిఆర్ ప్రభుత్వం పర్మినెంట్ చేస్తాం అనగానే కార్మికులకు ఇక మాకు మంచిరోజులు వచ్చినాయి అనుకుండ్రు. తీరా చూస్తే మళ్ళీ మొదటికి వచ్చింది. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు శాశ్వత హోదా కల్పించమని ఏండ్లతరబడి మొత్తుకున్నా ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఇగ చేస్తాం అగ చేస్తాం అని చెప్పుడే తప్ప చేసింది ఏమీలేదు. గత 18 ఏళ్లకు పైగా తెలంగాణ విద్యుత్ రంగంలో కాంట్రాక్ట్ కార్మికులుగా సేవలందిస్తున్నవారు అప్పటి తెలంగాణ ఉద్యమ సమయంలో, వీరి సేవలను క్రమబద్ధీకరిస్తామని అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ హామీ ఇచ్చారు. ఆ హామీ నెరవేరకపోవడంతో, 2016లో విద్యుత్ కార్మిక సంఘాలతో కలిసి నిరసన తెలిపారు. నిరసన కారణంగా జులై 28, 2017న పారిశ్రామిక వివాదాల చట్టం, 1947లోని సెక్షన్ 12(3) ప్రకారం ఒప్పందం కుదిరింది. జులై 29, 2017న సంస్థలో విలీనం చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. చాశ్రీంశీ =ఘుఃు - కారులో జోరు సాగేనా? చాఃజవతీఅంవఎవత్ ఇంతవరకు చూస్తే సమస్య పరిష్కారం దిశగా వెళ్లినట్టే కనిపించింది. అయితే, 'మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు' కొందరు నిరుద్యోగ యువకులు దీనిని హైకోర్టులో సవాలు చేసి నీరుగార్చేలా చేశారు. సెప్టెంబర్ 18, 2018న హైకోర్టు కార్మికులకు అనుకూలంగా తీర్పునిస్తూ, సెక్షన్ 12(3) ప్రకారం ఈ సమస్యలను పరిష్కరించుకునే అధికారం విద్యుత్ సంస్థలకు, రాష్ట్ర ప్రభుత్వానికి, కార్మిక సంఘలకు ఉందని స్పష్టం చేసింది. అప్పటి సిఎం అసెంబ్లీలో, గవర్నర్ ప్రసంగం ద్వారా 23,667 మంది కార్మికులను క్రమబద్ధీకరించినట్లు ప్రకటించారు. కానీ కార్మికుల రెగ్యులరైజేషన్ అనే ప్రక్రియ అనేక మలుపులు తిరుగుతూ కార్మికులకు పూర్తిస్థాయి క్రమబద్ధీకరణకు బదులుగా, పాత ఉత్తర్వులను రద్దు చేసి, ఫ్యాక్టరీల చట్టం 1946 స్టాండింగ్ ఆర్డర్స్ సర్వీస్ రూల్స్‌ను ప్రవేశపెట్టింది. దీనివల్ల అధికారికంగా శాశ్వత హోదా లేకుండానే కార్మికులకు వేతనాలు చెల్లిస్తున్నారు. 'చెప్పుకొని మురువుచూసుకొని ఏడువు' అన్నట్లు వీరు సమాజం దృష్టిలో శాశ్వత ఉద్యోగులే కానీ, ప్రభుత్వ దృష్టిలో మాత్రం కాదు.

# తుక్డే తుక్డే గ్యాంగ్‌ను పార్లమెంట్‌కు పంపుతున్న టీఎంసీ

పార్టీ కార్యకర్తలను చంపడం వంటివి టీఎంసీ విధానంగా మారాయి. ఇక చాలు. బెంగాల్ ప్రజలు వీటిని సహించేందుకు సిద్ధంగా లేరు. సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ అనేది బీజేపీ మంత్రం. బెంగాల్‌లో సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, టీఎంసీ దోపిడీదారులకు ముకుతాడు వేయడం మా మంత్రం' అని మోదీ అన్నారు. తుక్డే తుక్డే గ్యాంగ్ టీఎంసీ విభజన ఎజెండాలు జాతీయ ఐక్యత, ప్రాంతీయ భద్రతకు ముప్పుగా పరిణమిస్తున్నాయని ప్రధాని విమర్శించారు. సిలిగురి కారిడార్, ఈశాన్య ప్రాంతాల విషయంలో చేస్తున్న వ్యాఖ్యలను ఆయన ప్రస్తావిస్తూ, సిలిగురి కారిడార్‌ను విడదీస్తామని తుక్డే తుక్డే గ్యాంగ్ బెదిరిస్తోంది, అలాంటి వారిని పార్లమెంటుకు టీఎంసీ పంపుతోందని ఆరోపించారు. ఈశాన్య రాష్ట్రాలకు గేట్‌వేగా ఉన్న సిలిగురి కారిడార్ అభివృద్ధికి కేంద్రం కృషి చేస్తోందని చెప్పారు. మహిళలకు ప్రత్యేక రక్షణ బీజేపీ అధికారంలోకి వస్తే బెంగాల్‌లో జరుగుతున్న హింసాకాండ, మహిళలపై పెరుగుతున్న నేరాలను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. మహిళల రక్షణకు అవసరమైన పోలీస్ సపోర్ట్ సిస్టమ్ తీసుకువస్తామని, మహిళలపై జరుగుతున్న నేరాలపై సత్వర న్యాయాన్ని అందిస్తామని మోదీ హామీ ఇచ్చారు. రాజకీయ హింసపై విచారణకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేస్తామని, నేర, మాఫియా కార్యకలాపాల్లో ప్రమేయమున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# శాంతి చర్చలు విఫలం

అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి. వాన్స్ చర్చల నుంచి నిష్క్రమించడంతో పరిస్థితి తీవ్రరూపం దాల్చింది. 'ఇరాన్ కావాలనే హోర్ముజ్ జలసంధిని తెరిచేందుకు నిరాకరించింది. వారి వైఖరి వల్ల ప్రపంచవ్యాప్తంగా బాధ, అశాంతి నెలకొన్నాయి' అని ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో మండిపడ్డారు. ట్రంప్ తాజా ఆదేశాల ప్రకారం అమెరికా నౌకాదళం ఇకపై హోర్ముజ్ జలసంధిలోకి వెళ్లే సముద్ర రాకపోకలను నియంత్రించే అవకాశం ఉంది. అంతర్జాతీయ జలాల్లో ప్రయాణిస్తూ, ఇరాన్‌కు 'ట్రాన్సిట్ టోల్' (పన్నులు) చెల్లించే ఏ నౌకనైనా అమెరికా మిలిటరీ అడ్డుకునే యత్నం చేయనుంది. అరేబియా సముద్రంలో ఇప్పటికే సిద్ధంగా ఉన్న యూఎస్ఎస్ గెరాల్డ్ ఫోర్డ్, యూఎస్ఎస్ అబ్రహం లింకన్ విమాన వాహక నౌకలు ఈ దిగ్బంధనంలో కీలక పాత్ర పోషిస్తాయా అన్నది తేలాల్సి ఉంది. మరోవైపు ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఎస్మాయిల్ బాకాయీ ఈ పరిణామాలపై స్పందించారు. అమెరికా పెడుతున్న 'అహేతుకమైన డిమాండ్ల' వల్లే చర్చలు ఆగిపోయాయని ఆయన ఆరోపించారు. దేశ ప్రయోజనాల కోసం దౌత్యంతో పాటు ఏ రకమైన సాధనాలనైనా ఉపయోగిస్తామని స్పష్టం చేశారు. యుద్ధ నష్టపరిహారం, ఆంక్షల తొలగింపు వంటి విషయాల్లో తాము రాజీపడే ప్రసక్తే లేదని ఇరాన్ తేల్చిచెప్పింది. హోర్ముజ్ జలసంధి అనేది ప్రపంచ చమురు సరఫరాలో దాదాపు 20 శాతం వాటా కలిగిన అత్యంత కీలకమైన మార్గం. ఇక్కడ అమెరికా విధిస్తున్న దిగ్బంధనం వల్ల ముడి చమురు ధరలు ఆకాశాన్ని తాకే ప్రమాదం ఉంది. ఇప్పటికే చమురు ధరలు బ్యారెల్‌కు 110 డాలర్ల దిశగా పరుగులు తీస్తున్నాయి. ట్రంప్ తీసుకున్న ఈ కఠిన నిర్ణయం ఇరాన్‌ను ఆర్థికంగా దెబ్బతీయడమే లక్ష్యంగా కనిపిస్తోంది. అయితే, ఇరాన్ కూడా వెనక్కి తగ్గకపోవడంతో గల్ఫ్ ప్రాంతంలో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఆందోళన ప్రపంచ దేశాల్లో వ్యక్తమవుతోంది.

# రక్త చరిత్రే రాజనీతి అని వైసీపీ భావిస్తోంది

'చంపేస్తాం, నరుకుతాం, అంతం చేస్తాం' అనే విధానంతో వైసీపీ ముందుకు సాగుతోందని అన్నారు. అధికారంలోకి వస్తే పనులు నిలిపివేయడం, నిర్మాణాలను కూల్చివేయడం, యువతను చెడగొట్టడం వంటి చర్యలు చేపడతామని వైసీపీ చెబుతోందని విమర్శలు గుప్పించారు. ఇంకా మాట్లాడుతూ.. రాజకీయాలకు అడ్డొస్తే సొంత వారినీ వదలని చరిత్ర వైసీపీదని, వైఎస్ వివేకా హత్య కేసును ప్రస్తావిస్తూ పలు ప్రశ్నలు లేవనెత్తారు. అలాగే పరిటాల రవి, వైఎస్ వివేకా హత్య కేసుకు సంబంధించిన సాక్షులు, నిందితులు అనుమానాస్పదంగా మరణించిన విషయంపై జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీ నేతలు ప్రజలను, మీడియాను భయపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని కూడా నిమ్మల ఆరోపించారు. ఆంధ్రజ్యోతి పత్రికను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులకు దిగుతున్నారని అన్నారు. గుంటూరు ప్రాంతంలో ప్రజలను బెదిరించే విధంగా వైసీపీ నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారని పేర్కొన్నారు. వంగవీటి రంగాను హత్య చేసిన కుటుంబం ప్రస్తుతం ఏ పార్టీలో ఉందో చెప్పాలని మంత్రి ప్రశ్నించారు. వంగవీటి రంగాను రౌడీగా అభివర్ణించిన గౌతమ్ రెడ్డికి పదవి ఇచ్చి జగన్ మోహన్ రెడ్డి తన వద్ద చేర్చుకున్నారని విమర్శించారు. రంగాను హత్య చేసిన కుటుంబానికి వేల కోట్ల రూపాయల లాభం చేకూరేలా హైదరాబాద్‌లో ఆస్తులు కట్టబెట్టింది వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. కాపుల గురించి, వంగవీటి రంగాపై మాట్లాడే అర్హత వైసీపీకి, జగన్‌కు లేదని స్పష్టం చేశారు. చివరగా, 'గొడ్డలి పార్టీకి ప్రజలు రాజకీయ సమాధి కట్టాలి' అంటూ మంత్రి నిమ్మల పిలుపునిచ్చారు.

# ఏది సత్యం, ఏది మిథ్య ఓ మహాత్మా!

థ్రిల్లర్ అంటే ఇదీ! భారతీయులు 7వ తేదీ మంగళవారం రాత్రి నిద్రపోయే సమయానికి, ఇక తెల్లవారి నిద్రలేచే వేళకు ఈ భూగోళంపై ఇరాన్ అనే దేశం ఉండబోదనుకున్నారు. తీరా నిద్ర లేచే సరికి, అదేమీ లేదని, తన ప్రళయ భీకరమైన దాడులను రెండు వారాల పాటు వాయిదా వేస్తున్నానని అమెరికా అధ్యక్ష మహాత్ముడు ప్రకటించారు. అమ్మయ్య అని నిట్టూర్చి కాలకృత్యాలు తీర్చుకుని ఉపాహారాల కోసం కూర్చున్న వారికి, ఇరాన్ షరతులు నాన్సెన్స్ అనే మాట వైట్‌హౌస్ నుంచి వినిపించింది. లంచ్ వేళకు ఏమయేదీ ఎవరికీ తెలియదు. బహుశా ట్రంప్‌కు కూడా. అంతేకాదు కాల్పుల విరమణను అదే రోజు ఇజ్రాయెల్ ఉల్లంఘించటంతో 11వ తేదీన పాకిస్థాన్‌లో చర్చలు అనుమానాస్పదమైపోయాయి. ఈ మాట అనటం ఎందుకంటే, దాడుల విరమణకు మధ్యవర్తిత్వం తీసుకున్న పాకిస్థాన్, ఈజిప్టు, తుర్కియేలు అందుకు సంబంధించి ఎవరి షరతులేమిటో వాషింగ్టన్, టెహరాన్‌ల మధ్య పత్రాలు, మాటలను కొన్ని రోజులుగా బట్వాడా చేస్తున్నాయి. తప్ప వారు తమ ప్రతిపాదనలేవీ ముందుంచటం లేదు. ఆ విధంగా అమెరికా, ఇరాన్‌ల పరోక్ష మంతనాలు ముందుకు సాగుతూ, వెనుకబడుతూ వస్తున్నాయి. పైకి మాత్రం ఇద్దరూ అవునని, కాదని అంటూ వచ్చారు. ఒకరి కొకరు చేసుకుంటూ వచ్చిన హెచ్చరికలు ఎదుటి పక్షంపై ఒత్తిడిని పెంచేందుకు, తమ షరతులకు అనుకూలంగా లొంగదీసేందుకన్నది ఒక అభిప్రాయం. అదే సమయం లో, చివరన ట్రంప్ ఇరాన్ నాగరికతనే రాత్రికి రాత్రి తుడిచిపెట్టగలమని, ఆ దేశం ఇక కోలుకోలేదనే స్థాయికి వెళ్లటం నిజంగానే తీవ్రమైన ఆందోళనలను కలిగించింది. అంతవరకు వాడని ఆయుధాలను ఇక వాడగలమన్న ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ మాటలతో అణ్వస్త్ర ప్రయోగమా అనే ఊహాగానాలు మొదలయ్యాయి. మరిన్ని కనుగొనండి సినిమా టికెట్లు తెలంగాణ వార్తలు టెక్ ట్రెండ్స్-చాశ్రీంశీ =ఘుఃు - వీడుతున్న ఆక్రమణల చెర అందుకు తగిన కారణాలున్నాయి. ట్రంప్ ఒక పిచ్చివాడివలే ఎపుడేమైనా చేయగలడనే అభిప్రాయం ఇప్పటికీ అంతటా ఏర్పడింది. అటువంటి పనులు ఈ 14 మాసాలలో అనేకం కనిపించాయి. ఇరాన్ విషయమై నిష్కారణంగా దాడులు మొదలు పెట్టటమేగాక నానాటికీ రెచ్చిపోతున్నారు. వెనిజులా వలె రెండు రోజుల్లో తేలిపోతుందనుకున్నది ఇరాన్ ప్రతిఘటనతో అయిదు వారాలు గడిచినా కొనసాగుతుండటం ట్రంప్ వంటి అహంభావికి భరించలేనిదిగా మారింది. మరొక వైపు ఇజ్రాయెల్ అజెండా ఉండనే ఉంది. దాని ప్రకారం ఇరాన్‌ను పూర్తిగా ధ్వంసం చేయాలి. ఇక అణ్వస్త్ర ప్రయోగం అమెరికా లోగడ ఒకసారి చేయటమే గాక, కొరియా యుద్ధంలో, వియత్నాంలో అఫ్ఘానిస్థాన్‌లోనూ చేసేందుకు సన్నాహాలు జరిపారు. చాశ్రీంశీ =ఘుఃు - కారులో జోరు సాగేనా? చాఃజవతీఅంవఎవత్ ప్రస్తుతం ఇరాన్ ప్రశ్న పశ్చిమాసియా, బహుళ ధ్రువ ప్రపంచ నిరారణ, పెట్రోడాలర్ ఆధిపత్యం, అక్కడి చమురును స్వాధీనం చేసుకోవటం, ఆ ప్రాంతమంతటా ఇజ్రాయెల్‌కు ఎదురు లేకుండా చేయటం, తమ ప్రత్యర్థులైన రష్యా, చైనాలకు అక్కడ ఒక మిత్ర దేశం లేకుండా చూడటం, క్రమంగా బలహీనపడుతున్న అమెరికా ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవటం వంటి అనేక అంశాలతో ముడిబడి ఉన్నది. ఇవన్నీ మామూలు విషయాలు కావు. అందువల్ల, ఇరాన్‌ను రాత్రికి రాత్రి ఒక నాగరికతగానే తుడిచి పెట్టగలమన్న మాటలు, ముఖ్యంగా ట్రంప్ వంటి పిచ్చివాడి నోటి నుంచి వచ్చినపుడు ఉపేక్షించగలవి కావు. తీరా ఇపుడు 7వ తేదీ రాత్రి నుంచి 8వ తేదీ రాత్రికి మధ్య నాలుగు విధాలైన పరిణామాలు కనిపించాయి. ఈ వ్యాసం వెలువడే వేళకు మరేమి జరిగేదీ, పైన అనుకున్నట్లు, ట్రంప్ సైతం చెప్పజాలరు. ఇరాన్‌తో పాటు ప్రపంచం దేనికైనా సిద్ధపడి ఉండాలి. మరిన్ని కనుగొనండి వ్యాపార సలహా సేవలు తాజా వార్తలు ఆధ్యాత్మిక కంటెంట్-చాశ్రీంశీ =ఘుఃు - 27లక్షల మందికి ఓటు లేనట్టేనా? దానినట్లుంచి మొదట ప్రస్తావించుకున్న విషయానికి వస్తే, ఎవరి షరతులు ఏమిటో ఉభయ పక్షాలకు ఎప్పటికపుడు తెలుస్తున్నపుడు 7వ తేదీ అర్ధరాత్రి తర్వాత 15 రోజుల దాడుల విరమణ ప్రకటించిన అమెరికా అధ్యక్షునికి ఇరాన్ షరతులు ఏమిటో తెలిసే ఉండాలి కదా? ఆ విషయమై ఇజ్రాయెల్‌ను కూడా సంప్రదించే ఉంటారు కదా? అటువంటపుడు అన్నీ తెలిసి కూడా దాడుల విరమణ ప్రకటించినపుడు, తర్వాత కొద్ది గంటలకే నాన్సెన్స్ అనటానికి అర్థమేమిటి? ఇజ్రాయెల్ ఉల్లంఘనలు ఎందువల్ల? ఇంతకుముందు కూడా అమెరికా 10 షరతులు, ఇరాన్ 5 షరతులు, చివరకు అదేమీ ముందుకు సాగకపోవటం తెలిసిందే. అప్పటి దౌత్యం కూడా పాకిస్థాన్ ఈజిప్టు, తుర్కియేల ద్వారానే జరిగింది. ఆ ప్రయత్నాలు విఫలం కావటానికి కారణం రెండు పక్షాల షరతులు కూడా అసాధ్యం ఉండటం. వాటిని చూసిన వారికి ఇక చర్చలతో నిమిత్తం లేకుండానే అది ముందుకు నడిచే వ్యవహారం కాదని అర్థమైపోయింది. అయినా 48 గంటల గడువు, 5 రోజుల గడువు, 10 రోజుల గడువు అంటూ ఎవరికీ నమ్మకం కలగని నాటకాలు సాగాయి. మరిన్ని కనుగొనండి వీడియో ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్ ఇ-పేపర్ సేవ అంతర్జాతీయ వార్తలు అయితే గమనించదగ్గది ఒకటి ఈసారి కనిపిస్తున్నది. అది 15 రోజుల యుద్ధ విరమణ ప్రకటన. ఇది తగినంత కాలం అన్నది ఒకటైతే, ఇటువంటిది ఈ నెలన్నర యుద్ధంలో జరగలేదనేది మరొకటి. షరతులను గమనిస్తే మాత్రం అవి పోయిన మారుకన్న అసాధ్యంగా కనిపిస్తున్నాయి. అమెరికా అనటం ఇరాన్ తన అణుశుద్ధిని పూర్తిగా ఆపివేసి, ఇప్పటికే శుద్ధి అయిన యురేనియంను అప్పగించి శుద్ధ కేంద్రాలను నిర్మూలించటం. ఇరాన్ అనటం యురేనియం శుద్ధికిగల తన హక్కును గుర్తించటం. అదే విధంగా హర్మూజ్ పూర్తిగా స్వేచ్ఛాయాన మార్గం కావాలన్నది అమెరికా షరతు కాగా, ఆ మార్గంపై సార్వభౌమాధికారం తమది అయి, అటు నుంచి ప్రయాణించే నౌకలపై సుంకం విధించే అధికారం ఉండాలన్నది ఇరాన్ షరతు. దానితోపాటు, ఆ ప్రాంతమంతటి నుంచి అమెరికన్ సేనలు నిష్క్రమించాలని, ఆంక్షలన్నీ ఎత్తివేయాలని, ఇంతకాలం జరిగిన నష్టాలకు పరిహారం చెల్లించాలని, తమ భద్రతకు పూర్తి భరోసా ఉండాలని, లెబనాన్‌పై కూడా దాడులు ఆపాలని, ఇదంతా కాల్పుల విరమణ రూపంలో తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా సమస్య పరిష్కారంగా జరగాలని ఇరాన్ కోరుతున్నది. కాల్పుల విరమణ ఎప్పుడూ ఇష్టం లేని ఇజ్రాయెల్ గతంలోనూ చర్చల ప్రక్రియను భంగపరిచినట్లు, ఈసారి కూడా వెంటనే లెబనాన్, ఇరాన్‌లపై దాడులు మొదలుపెట్టింది. ఇరాన్ పరిస్థితి, ఉద్దేశాలు, షరతులు అన్నీ మొదటి నుంచి స్పష్టంగానే ఉన్నాయి. అందులో దాపరికాలు లేవు. వారికి కావలసింది తమ స్వాతంత్ర్యాన్ని, సార్వభౌమతను, అంతర్జాతీయ చట్టాల ప్రకారం లభించే హక్కులను కాపాడుకోవటం మాత్రమే. అంతేతప్ప పొరుగుదేశాలపై, వారి వనరులపై ఆధిపత్యం కాదు. తమ వనరులు తాము ఉపయోగించుకున తమ పద్ధతిలో అభివృద్ధి చెందటం. బయటిశక్తులు కొన్ని దశాబ్దాలుగా అందుకు భంగకారంగా వ్యవహరిస్తున్నాయి. మొదటి బ్రిటన్, తర్వాత బ్రిటన్‌తోపాటు అమెరికా, ఇపుడు అమెరికాతో కలిసి ఇజ్రాయెల్. తమ ఆధిపత్యం కోసం అక్కడి ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని 1953లో కూలదోసిన తర్వాత, వరుసగా లెక్కలేనన్ని ఆంక్షలతో అక్కడి ఆర్థిక పరిస్థితిని, సమాజాన్ని వీలైనంత కకావికలం చేసి, ఇపుడు మళ్లీ పాలనా వ్యవస్థ మార్పు (రెజీఛేంజ్) అంటూ బయలు దేరారు. లేని అణ్వస్త్ర ఉత్పత్తిని (లోగడ ఇరాక్‌లో సామూహిక మారణాయుధాల సాకు పద్ధతిలో, సాకుగా ప్రచారం చేస్తూ ఈ దురాగతాన్నంతా సాగిస్తున్నారు. ఇదంతా ఇప్పటికే ప్రపంచానికి అర్థమైపోయింది. మరిన్ని కనుగొనండి జాతీయ వార్తలు క్రీడా ఉత్పత్తులు క్రికెట్ మ్యాచ్ టికెట్లు అమెరికన్ ప్రజలకు కూడా. అందుకే ఈ దాడులలో అమెరికాకు సహకరించేందుకు యూరప్, జపాన్, ఆస్ట్రేలియా, దక్షిణ కొరియా వంటివి సైతం నిరాకరించటం తెలిసిందే. అంతర్గతంగా ట్రంప్ ప్రజాదరణ దారుణంగా పడిపోతున్నది. యుద్ధ ప్రభావాలు ప్రపంచ ఆర్థికంపై చూపుతున్న ప్రభావాలు తెలిసినవే. ఇపుడు అర్థం కావలసింది ఒకటున్నది. ఇరాన్ షరతులు అవేనని, గతం కన్న మరికొంత పెరిగాయని తెలుస్తుండగా, అమెరికా అధ్యక్షుడు యుద్ధ విరమణకు ఎందువల్ల అంగీకరించినట్లు? అది కూడా అసాధారణమని తోచే రీతిలో 15 రోజులకు? తన ఆలోచనలలో నిజాయితీతో కూడిన ఉద్దేశాలున్నట్లు నమ్మలేము. ఇజ్రాయెల్ ప్రధానికి అంతకన్న ఉండదు. ఇపుడు అమెరికా, ఇరాన్ మధ్య ఇస్లామాబాద్‌లో ప్రత్యక్ష చర్చలు 10వ తేదీన జరుగుతాయంటున్నారు. అందులో అయితే గియితే రాజీ లక్షణాలు కనిపించినా వాటిని భంగపరిచేందుకు ఇజ్రాయెల్ సిద్ధంగా ఉంటుందని వేరే చెప్పనక్కరలేదు. ఫిబ్రవరి 28న మొదలైన ప్రస్తుత యుద్ధానికి ముందు కూడా ఒమన్ మధ్యవర్తిత్వంతో చివరి దశకు వచ్చిన రాజీ చర్చలను భంగపరచింది. ఇజ్రాయెల్ అన్నది రహస్యం కాదు. ఇజ్రాయెల్‌ను అమెరికా గతంలోగాని, ఇపుడుగాని నియంత్రించకపోవటం కనిపిస్తూనే ఉంది. ఇరాన్‌ను ధ్వంసం చేసి, పాలస్తీనా ఏర్పాటును అడ్డుకుని, గ్రేటర్ ఇజ్రాయెల్ సృష్టికి కంకణం కట్టుకున్న నెతన్యాహూ ఈసారి మాత్రం అమెరికాఇరాన్ రాజీకి అంగీకరించగలరన్నది భ్రమ. ఇవన్నీ అమెరికా అధ్యక్షునికి పూర్తిగా తెలిసిన విషయాలే. అయినప్పటికీ ఈ విరమణ ప్రకటించటంలోని ఎత్తుగడ ఏమిటో తెలిసేందుకు ఎక్కువ సమయం పట్టకపోవచ్చు.

# పార్లమెంట్‌లో మహిళా ప్రాతినిధ్యం పెరగాల్సిందే



ప్రధాని నరేంద్ర మోడీ మహిళా రిజర్వేషన్ బిల్లుతో రాజకీయాల్లో..33 శాతం రిజర్వేషన్లు కల్పించడం చారిత్రాత్మకమని కొనియాడారు. మహిళా సాధికారత గురించి మాట్లాడే పార్టీలన్నీ పార్లమెంట్‌లో బిల్లుకు మద్దతివ్వాలని, మహిళలకు చట్టసభలో రాజకీయ రిజర్వేషన్లు దశాబ్దాల నాటి కల అని బండి సంజయ్ పేర్కొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి

అలాగే సెకండియర్‌లో 3,58,490 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. బాలికలు 78.65%, బాలురు 62.50% ఉత్తీర్ణత సాధించారు.

# పంట మార్పిడి చేయమంటాడు.. చేస్తే కొనడు

నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు సెంటర్లను ప్రారంభించలేదని.. వెంటనే కొనుగోలు సెంటర్లను ప్రారంభించి, మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్ లను అధికారులు సందర్శించాలని సూచించారు. చాలా చోట్ల కొనుగోలు సెంటర్లను ప్రారంభించకపోవడంతో రైతులు తక్కువ ధరకు పంటను అమ్ముకుని నష్టపోతున్నారని హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ రెడ్డి పంట మార్పిడి చేయమని చెబుతున్నారు కానీ రైతులు పంట మార్పిడి చేస్తే వాటిని కొనే దిక్కు లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టే ప్రభుత్వం అని అన్నారు. పలు జిల్లాలలో వడగళ్ల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సమయానికి రైతు బంధు ఇవ్వాలన్నారు.

# వైద్య రంగంలో సమూల మార్పులు



రాష్ట్రంలో రెడ్‌క్రాస్ సొసైటీ అనేక కార్యక్రమాలు చేస్తోందని వెల్లడించారు. గెయిల్ ఆర్థిక సహాయంతో విశాఖపట్నం రెడ్‌క్రాస్ సొసైటీలో డయగ్నోసిస్ సేవలు ప్రారంభించడం శుభ పరిణామమని పేర్కొన్నారు. ఈ డయగ్నోసిస్ సేవలు ఉత్తరాంధ్రవాసులకు ఉపయోగపడతాయని వివరించారు. ఏపీలో తలసీమియా, సికిల్‌సెల్ ఎనీమియాతో బాధపడుతున్నవారు రెండు వేల మందికి పైగా ఉన్నారని మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# కర్ణాటక కాంగ్రెస్‌లో పదవుల పందేరం..

## ఢిల్లీకి 30 మంది ఎమ్మెల్యేలు

బెంగళూరు: కర్ణాటక కాంగ్రెస్‌లో పదవుల పందేరం మరోసారి తెరపైకి వచ్చింది. మంత్రి పదవుల కోసం సుమారు 30 మంది సీనియర్ ఎమ్మెల్యేలు ఢిల్లీ బాటపట్టారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టేలా సీఎం సిద్దరామయ్యపై అధిష్టానం ఒత్తిడి తేవాలని డిమాండ్ చేస్తున్నారు. (ఖుతీఅ్ఘుఝ జశీఅస్త్రతీవంం మీూాం) తమకు మంత్రి పదవులు దక్కకపోవడంపై సుమారు 30 మంది సీనియర్ శాసనసభ్యులు ఆవేదన చెందుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లైనా తమకు అవకావం ఇవ్వడం లేదని వారు ఆరోపించారు. కాగా, ఇటీవలి ఉప ఎన్నికల తర్వాత కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ కోసం డిమాండ్లు ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో సుమారు 25 మంది సీనియర్ ఎమ్మెల్యేలు మార్చిలో రహస్యంగా విందు సమావేశం ఏర్పాటు చేశారు. మంత్రివర్గంలో అవకాశాల కోసం పార్టీ అధిష్టానంపై ఒత్తిడి తేవాలని సమిష్టిగా నిర్ణయించారు. మరోవైపు వ్యూహాత్మక కార్యాచరణ అమలు చేసేందుకు కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యేలు సిద్ధమయ్యారు. సుమారు 30 మంది ఎమ్మెల్యేలు ఢిల్లీ బాటపట్టారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను కలవాలని ఈ బృందం యోచిస్తున్నది. అలాగే అవకాశాన్ని బట్టి రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, రణదీప్ సుర్జేవాలా వంటి సీనియర్ నాయకులను కూడా కలిసేందుకు ప్రయత్నిస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్యే అశోక్ పట్టన్ తెలిపారు. కేబినెట్ విస్తరణ కోసమే తమ పర్యటన అని, వేరే అజెండా ఏమీ లేదని స్పష్టం చేశారు.

# సంపాదకీయం

## తెలంగాణ బిజెపి నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలి !

నిస్సిగ్గుగా..నిర్లజ్జగా తెలంగాణ పట్ల చూపిన వివక్ష గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. నిజంగానే మోడీ తెలంగాణ పట్ల కక్షసాధింపు చాటుకున్నారు. ఒక్క పైసా కూడా కేటాయింపులు లేకుండా కొన్ని రాష్ట్రాలను నిర్లక్ష్యం చేశారు. బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేశారు. ఇందులో నూటికినూరు శాతం నిజం. కేవలం ఎన్డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకు మాత్రమే మేలు కలిగేలా తీసుకున్న నిర్ణయాలు సరికాదు. నిజానికి తెలంగాణ లేదా ఏ రాష్ట్రం అభివృద్ది చెందినా అది దేశం అభివృద్ధికిందకే లెక్క. కానీ అలాంటి ప్రతిపాదనలు తెలంగాణ విషయంలో ఏమీ జరగలేదు. సిఎం రేవంత్, మంత్రులు పలుమార్లు ఢిల్లీ చుట్టు తిరిగి వినతిపత్రాలు సమర్పించినా..సున్నా చూపారు. కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎలా ఉన్నా తెలంగాణకు మాత్రం తీవ్ర అన్యాయం చేశారు. కీలకమైన రంగాలు వేటికీ ఘనమైన కేటాయింపులు జరపలేదు. ఎన్నో ఆశలతో ఇచ్చిన వినతిపత్రాల ను చిత్తు కాగితాల కింద మార్చినట్లుగా కనిపిస్తోంది. తెలంగాణకే కాదు దేశం మొత్తం మీద కేటాయింపులు సరిగా లేదు. పేదలను గట్టెక్కించే ప్రయత్నాలు జరగలేదు. ధరలు ఎలా తగ్గించాలో చెప్పలేదు. ధరల పెరుగుదలకు కారణమై, సామాన్యుల దైనందిన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టటానికి ఏ చర్యలూ ప్రకటించలేదు. ఈ దశాబ్ది ఆఖరికి పదికోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని ఘనంగా పేర్కొన్నా- అందుకు తగిన కార్యాచరణ, నిధుల కేటాయింపూ కనపడలేదు. ఉపాధి అనుసంధాన ప్రోత్సాహక పథకం యజమానులకు ఉపయోగపడుతుంది తప్ప ఉద్యోగార్థులకు పెద్దగా మేలు చేసేది కాదు. యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తారు సరే ..శిక్షణానంతరం ఉద్యోగాల మాటేమిటి? అన్న ప్రశ్నకు ఈ బడ్జెట్లో సమాధానం లేదు. ఏడాదికి సగటున 78.5 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామన్న మంత్రి మాట, గతంలో మోడీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ వలె డొల్లగా కనిపిస్తోంది. వ్యవసాయ రంగం మీద, ఉపాధి హామీ పథకం మీదా గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వపు చిన్నచూపు కొనసాగింది. ఎరువుల రాయితీని మరింత తగ్గించి, రైతులకు ద్రోహం చేసింది. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, చిన్న రైతులకు, పేదలకు తోడ్పాటునిస్తున్న ఉపాధి హామీకి నిధులను తెగ్గోసింది. గత బడ్జెట్తో పోలిస్తే ఎరువుల సబ్సిడీలో రూ.24,894 కోట్లు, ఆహార సబ్సిడీలో రూ.7082 కోట్లు కోత పెట్టారు.
పాలమూరు-రంగారెడ్డి విషయం పేర్కొనలేదు. ట్రిపుల్ ఆర్ గురించి మాట్లాడలేదు. ఓ పక్క ఎపికి రూ.15 వేల కోట్ల నిధులతో పాటు రోడ్లు, మౌలిక వసతుల కల్పనకు, రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించిన కేంద్రం, కానీ, తెలంగాణకు మాత్రం హైదరాబాద్ టు బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి అత్తెసరు నిధులు మినహా మరెక్కడా తెలంగాణకు నిధుల ప్రస్తావన తీసుకురాలేదు. అయితే, హైదరాబాద్ టు బెంగళూరు పారిశ్రామిక కారిడార్కు సంబంధించి తెలంగాణ పరిధి 150 కిలో మీటర్లు మాత్రమేనని దీనివల్ల పెద్దగా ఒనగూరే ప్రయోజనం లేదని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. దీంతోపాటు తెలంగాణలోని ప్రాజెక్టులను జాతీయ హోదా ఇవ్వాలని 10 ఏళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నా ఆ దిశగా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణం. గత 10 ఏళ్లుగా ప్రతి బడ్జెట్లోనూ తెలంగాణకు కేంద్రం మొండిచేయి చూపుతుండడం, ఈబడ్జెట్ లో కూడా తెలంగాణకు మళ్లీ భంగపాటే ఎదురుకావడంతో సిఎం రేవంత్, మంత్రులు, దీనిపై అసెంబ్లీలో చర్చించాలని నిర్ణయించారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి బిజెపికి చెందిన ఎంపిలను ఎనిమిది మంది గెలిపించినా రాష్ట్రానికి నరేంద్ర మోడీ నిధులు కేటాయించకపోవడం దారుణం కాక మరోటి కాదు. కేంద్ర బడ్జెట్లో ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్ను ప్రత్యేకంగా ప్రస్తావించినా ఆ యాక్ట్ పరిధిలోకి వచ్చే తెలంగాణ పేరు మాత్రం ప్రస్తావించలేదు. బిజెపి మిత్రపక్ష పార్టీలైనా జేడీయూ, టిడిపి పాలిత రాష్ట్రాలైన బీహార్, ఎపిలకే ప్రధాని మోడీ అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఎపి రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అందజేయనుండగా రాబోయే సంవత్సరాల్లో మరింత ఆర్థిక సాయం అందిస్తామని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. దీంతోపాటు పోలవరం ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి తమవంతు కృషి చేస్తామని కేంద్రం హామి ఇవ్వడం విశేషం. రీ ఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం ఎపిలో పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటునందించడంతో పాటు విశాఖపట్నం టు చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్కు తోడ్పాటు, కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్కు అవసరమైన మౌలిక వసతులన్నీ కల్పిస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. ఆర్థిక ప్రగతికి దోహదం చేసే పారిశ్రామిక కారిడార్లకు ఈ ఆర్థిక సంవత్సరంలో అదనపు నిధులు కేటాయిస్తామని కేంద్రం సూచించింది. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు ఇదే కోటాలో నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా కేంద్రం మాత్రం కనీసం పట్టించుకోలేదు. తెలంగాణ లోని ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఏఐబిపి స్కీంలోకి తీసుకోకపోవడం విశేషం. తెలంగాణకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ఒక్క కొత్త ప్రాజెక్టును ప్రకటించలేకపోవడం విశేషం. సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్, వరంగల్ టెక్స్ టైల్ పార్కుకు ఆర్థిక సాయం, తెలంగాణలోని ఇండస్ట్రియల్ కారిడార్లకు నిధులు ఇవ్వడంలో కేంద్రం మొండిచేయి చూపింది. ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్లో హామీ ఇచ్చిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ప్రస్తావనే లేకపోగా, ములుగు ట్రైబల్ యూనివర్సిటీకి అదనపు నిధుల అంశంతో పాటు తెలంగాణకు జాతీయ విద్యా సంస్థల కేటాయింపులకు సంబంధించి ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో తీవ్ర అసంతృప్తికి గురిచేసింది. ఈ విషయంలో బిజెపి ఎంపిలు ఆత్మపరిశీలన చేసుకోవాలి. తెలంగాణ కోసం ఏమి చేయదల్చుకున్నారో చెప్పాలి. అవసరమైతే కేంద్రంతో కొట్లాడి తెలంగాణ ఆత్మగౌరవం చాటాలి.

# ప్రగతి పథంలో ఇంటర్ విద్య



విద్యపై పెట్టే వ్యయాన్ని భవిష్యత్తరాలపై పెట్టే పెట్టుబడిగా చూడాలి అన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నినాదం, విద్యపట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని స్పష్టంగా తెలియజేస్తోంది. ఈ దృక్పథంతోనే రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేస్తూ, విద్యార్థుల సమగ్రాభివృద్ధి దిశగా పలు సంస్కరణలు అమలు అవుతున్నాయి. ఇంటర్మీడియట్ విద్య విద్యార్థి జీవితంలో అత్యంత కీలక దశ. ఈ దశలోనే వారు తమ లక్ష్యాలను నిర్ణయించుకుని ఉన్నత విద్య వైపు అడుగులు వేస్తారు. కాబట్టి ఈ స్థాయిని కేవలం తరగతి దశగా కాకుండా, భవిష్యత్తును నిర్మించే బలమైన పునాదిగా భావించాలి. అందుకే నాణ్యమైన బోధన, సరైన మార్గదర్శకం, సమగ్ర వాతావరణం అత్యవసరం. ఈ నేపథ్యంలో దేశంలోనే తొలిసారిగా ఇంటర్ విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టడం ఒక చారిత్రాత్మక నిర్ణయం. ఈ పథకం ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత పెరగడంతోపాటు, ఆరోగ్యకరమైన ఆహారం అందడంవల్ల శారీరక, మానసిక అభివృద్ధి మెరుగుపడుతోంది. గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఇది ఎంతో మేలు చేస్తోంది. పరీక్షల నిర్వహణలో పారదర్శకతకోసం ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ వ్యవస్థ దేశంలోని అన్ని విద్య బోర్డులకు ఆదర్శంగా నిలిచింది. దీనికి రాష్ట్రంలోని అన్ని ఇంటర్ కళాశాలల సిసి కెమెరాలను అనుసంధానం చేయడం ద్వారా బోధన, పరీక్షలు, పరిపాలన వ్యవస్థ మరింత సమర్థవంతంగా మారాయి. రాష్ట్రంలోని 430 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డిజిటల్ సదుపాయాల విస్తరణతో ఆధునిక విద్య అందుబాటులోకి వచ్చింది. ఐఎఫ్పి, ఐడిపి ప్యానెల్స్, ఉచిత వై-ఫై ద్వారా విద్యార్థులు ఎన్ఇఇటి, జెఇఇ, ఇఎపిసిఇటి, సిఎల్ఎటి వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సులభంగా సిద్ధమవుతున్నారు. విద్యార్థులు, కళాశాల సిబ్బందికి సంబంధించి హాజరు శాతం పెంచేందుకు ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని అమలు చేయడంద్వారా కళాశాల నిర్వహణలో పారదర్శకత పెరగడంతో పాటు, విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన వంటి లక్షణాలు అభివృద్ధి చెందుతున్నాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పరిశుభ్రత, పచ్చదనం కోసం విద్యార్థుల సంఖ్యను బట్టి సిఎఫ్ఎం నిధులు విడుదల చేయడం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ. 56 కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించడం విశేషం. అలాగే క్రీడల అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందించడం ద్వారా విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ప్రాధాన్యత ఇవ్వబడుతోంది. డ్రగ్-ఫ్రీ తెలంగాణ లక్ష్యంతో ప్రహరి క్లబ్‌లు ఏర్పాటు చేసి విద్యార్థుల్లో మాదకద్రవ్యాలపై అవగాహన పెంచుతున్నారు. లెక్చరర్లకు తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ద్వారా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారు విద్యార్థులకు మార్గదర్శకులుగా మారుతున్నారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి కళాశాలలో స్టూడెంట్ కౌన్సిలర్లను నియమించడం, టెలి-మానస్ వంటి కార్యక్రమాలు అమలు చేయడం అభినందనీయం. అలాగే ప్రభుత్వ అధ్యాపకులు, ప్రిన్సిపాళ్లకు కేంద్రీకృత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడంద్వారా బోధనా నైపుణ్యాలు మెరుగుపడుతున్నాయి. 14 ఏళ్ల తర్వాత ఎన్సిఇఆర్టి సిలబస్ ఆధారంగా పాఠ్యపుస్తకాలను సవరించడం విద్యార్థులకు జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు అనుగుణంగా సిద్ధమవడం సులభం అవుతుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా అధ్యాపకులు, ప్రిన్సిపాళ్ల ఖాళీలను వేగంగా భర్తీ చేయడం ద్వారా బోధనలో నిరంతరత ఏర్పడింది. ప్రభుత్వ కళాశాలలో ల్యాబ్ సామాగ్రి కొరత లేకుండా చేయడంద్వారా ప్రయోగాత్మక విద్యకు ప్రాధాన్యత పెరిగింది. ఒకేషనల్ విద్యలో సంప్రదాయ కోర్సులతోపాటు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఆధునిక కోర్సులను ప్రవేశపెట్టడంద్వారా విద్యార్థులు ఉపాధికి తగిన నైపుణ్యాలను సాధిస్తున్నారు. మొత్తంగా ఈ సంస్కరణలు ఇంటర్మీడియట్ విద్యను నాణ్యత వైపు నడిపిస్తూ, విద్యార్థుల భవిష్యత్‌ను బలోపేతం చేస్తున్నాయి.

# సర్ చుట్టూ బెంగాల్ రాజకీయం!..

### ఓట్ల తొలగింపుతో ఎవరికి లాభం, ఎవరికి నష్టం?

న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సమీక్ష(సర్)లో 90 లక్షలకు పైగా ఓటర్ల పేర్ల తొలగింపు ప్రధాన రాజకీయ చర్చకు దారితీసింది. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23, 29 తేదీల్లో జరగనుండగా టీఎంసీ, బీజేపీ, లెఫ్ట్, కాంగ్రెస్ వారి వారి సొంత ప్రయోజనాలకు అనుగుణంగా ఓట్ల తొలగింపు అంశాన్ని చర్చనీయాంశంగా మారుస్తున్నాయి. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సారథ్యంలోని టీఎంపీ ఎన్నికల కమిషన్‌పై యుద్ధం ప్రకటించగా, సర్‌ని బీజేపీ సమర్థిస్తూ ఓటర్ల జాబితా నుంచి చొరబాటుదారులను తొలగించడమే దీని లక్ష్యమని తెలిపింది. టీఎంసీ వాదన ఏమంటే.. ఓటర్ల జాబితా సవరణలకు అధికంగా ప్రభావితమైన మథువా జనాభా అధికంగా ఉన్న నాడియా జిల్లాలోని చక్దాహాలో ఓ ఎన్నికల సభలో మమత ప్రసంగిస్తూ పేర్ల తొలగింపులు యాదృచ్ఛికంగా కాని పరిపాలనపరంగా కాని జరిగినవి కావని ఆరోపించారు. బీజేపీకి రాజకీయంగా ఇబ్బందికరంగా కనిపించే మథువాలు, మైనారిటీలు వంటి సామాజిక వర్గాలను లక్ష్యంగా చేసుకుని ఉద్దేశపూర్వకంగా చేసిన ప్రయత్నమే ఈ తొలగింపులని ఆమె చెప్పారు. ఎందుకీ వివక్ష? మథువాలు, రాజ్‌బన్షీలు, మైనారిటీలను మీరు తొలగిస్తున్నారు. ప్రజలు దీన్ని అర్థం చేసుకోలేరని భావిస్తున్నారా? అని మమత కేంద్రాన్ని ప్రశ్నించారు. బీజేపీ వాదన.. భవానీపూర్‌లో మమతపై పోటీ చేస్తున్న బీజేపీ సీనియర్ నాయకుడు సువేందు అధికారి సర్‌ని సమర్థించారు. ముస్లిం చొరబాటుదారులను టీఎంసీ కాపాడుతున్నదన్న వాస్తవం సర్‌తో బయటపడిందని ఆయన చెప్పారు. తన చొరబాటుదారుల ఓటు బ్యాంకును సర్ బయటపెడుతున్నదని మమత భయపడుతున్నారని ఆయన ఆరోపించారు. సర్‌ను ఓటర్ల బహిష్కరణ, వివక్షలుగా అభివర్ణించడానికి మమత ప్రయత్నిస్తుండగా ఎంతోకాలంగా జరగాల్సిన ప్రక్షాళన చర్యగా సర్‌ని చిత్రీకరించడానికి బీజేపీ ప్రయత్నిస్తున్నది. టీఎంసీ కంచుకోటలే లక్ష్యంగా.. గతంలో అత్యధిక సంఖ్యలో పేర్లు మైనారిటీలు అధికంగా ఉన్న ముర్షిదాబాద్ నుంచి, ఆ తర్వాత మాల్దా, దక్షిణ 24 పరగణాలు, ఉత్తర 24 పరగణాల నుంచి విచారణకు వచ్చాయి. న్యాయ సమీక్ష తర్వాత 60 లక్షల విచారణ కేసులలో 27 లక్షలకు పైగా కేసులు కొట్టివేతకు గురై పేర్ల తొలగింపు జరిగింది. అయితే సంఖ్యాపరంగా చూస్తే మైనారిటీలు అధికంగా ఉన్న జిల్లాల్లో ఓట్ల శాతం ఎక్కువగా ఉన్నప్పటికీ, అత్యధిక శాతం తగ్గుదల నదియా, హుగ్లీ, ఉత్తర 24 పరగణాల జిల్లాల నుండే నమోదైంది. ఈ జిల్లాలోనే మథువా, శరణార్థుల రాజకీయాలు బీజేపీ-టీఎంసీ పోరుతో తీవ్రంగా ముడిపడి ఉన్నాయి. మహిళా ఓటర్లు.. సంక్షేమ విధానాల కారణంగా పశ్చిమ బెంగాల్‌లోని మహిళలు మమతా బెనర్జీ పార్టీకి అతిపెద్ద ఓటు బ్యాంకుగా ఉన్నారు. ఇటీవల కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ పార్లమెంట్‌లో మాట్లాడుతూ ప్రతి 1000 మంది పురుషులకు మహిళల నిష్పత్తి 964కు పడిపోయిందని, గత 14 ఏండ్లలో ఇదే మొదటిసారని తెలిపారు. సర్‌కు ముందు ప్రతి 1,000 మంది పురుషులకు 969 మహిళలు ఉన్నట్లు గణాంకాలు చూపించాయి. మహిళా ఓటర్ల తగ్గుదల అధికార పార్టీకి నష్టాన్ని కలిగించే అవకాశం ఉంది.



# ఎంపిడివో హత్యపై సమగ్ర విచారణ

### కారకులపై చర్య తీసుకోవాలి

### నల్లబ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన


కాకినాడ : నరసాపురం ఎంపీడీవో వెంకటరమణారావు ఆత్మహత్యకు పాల్పడేలా ప్రేరేపించినవారిపై సిఐడి విచారణ నిర్వహించాలని పలువురు డిమాండ్ చేశారు. ఎంపీడీవో వెంకటరమణారావు ఆకస్మిక మృతికి నిరసనగా బుధవారం సామర్లకోట ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోలు నల్ల బ్యాడ్జీలు ధరించి సంతాపం వ్యక్తం చేశారు. ఎంపీడీవో రమణారావు చిత్రపటం వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు. సామర్లకోట ఎంపీడీవో శ్యాంసుందర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈ సంఘటన ప్రభుత్వ ఉద్యోగుల మనోధైర్యం పై మాయని మచ్చలా మిగిలిందన్నారు. బోటు కాంట్రాక్టర్ రూ.54 లక్షల చెల్లించకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురైన ఎంపీడీవోను ఆత్మహత్యకు పాల్పడేలా ప్రేరేపించారని తన భార్యకు సందేశంలో చెప్పి జూలై 16న పుట్టినరోజు నాడే తన జీవితాన్ని ముగించుకునేలా చేశారన్నారు. బాధ్యులపై సిఐడి విచారణ నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఈవోపీఆర్డి కర్రి హరికఅష్ణ సత్యారెడ్డి, కార్యాలయం ఏవో మంగతాయారు, మండల పరిధిలో గ్రామ కార్యదర్శులు, ఉపాధి హామీ ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# కళ్లకు గంతలు కట్టుకుని రాక్ కార్మికుల నిరసన

విజయవాడ : ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా అక్రమంగా రాక్ కార్మికులను ఉద్యోగాల్లో నుండి తొలగించి నేటితో 100 రోజులు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో బుధవారం రాక్ సిరామిక్స్ కార్మికులు కళ్ళకు గంతలు కట్టుకొని, 100 రోజుల ఉద్యమం ప్లకార్డులు చేతపట్టుకొని కంపెనీ గేటు ముందు నిరసన తెలియజేశారు. కార్మికులు మాట్లాడుతూ సిరామిక్స్ కంపెనీలో 18, 20 సంవత్సరాల కాలంపాటు తమతో వెట్టి చాకిరీ చేయించుకొని కార్మికులను అర్ధాంతరంగా బయటికి నెట్టేశారన్నారు. లాభాలే పరమావధిగా పనిచేస్తున్న కంపెనీ.. కార్మికులను ఉద్యోగాల్లో నుండి తొలగించి మరిన్ని లాభాలు సంపాదించాలని ప్రయత్నిస్తుందన్నారు. ఆంధ్ర ప్రాంత కార్మికులను తొలగించి ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకువచ్చి వలస కార్మికులతో వెట్టి చాకిరీ చేయించడానికి చూస్తుందన్నారు. తమ సమస్యలను పరిష్కారం చేయకపోతే కుటుంబాలతో వంటావార్పు గేటు ముందే చేస్తామని. కార్మికులను సమీకరించి సమ్మె నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి డి.క్రాంతి కుమార్, కార్మికులు చంద్రశేఖర్ గంగాధర్, సతీష్, రామకృష్ణ, వరప్రసాద్, మల్లికార్జున్, మంగారావు, అర్జున్ , మూర్తి, సత్యనారాయణ, చంద్రన్న, ప్రభుదాస్, రామచంద్రయ్య, రాజబాబు, సతీష్ కుమార్, శివ, నారాయణ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# శుభప్రదం.. శంఖనాదం

హిందువుల వేడుకలు, సంస్కారాలు, పూజలు, శుభ సందర్భాల్లో శంఖాన్ని పూరించడం అనాదిగా కొనసాగుతున్నది. దీనివల్ల దేవుడి ఆశీస్సులు అందుతాయని విశ్వసిస్తారు. శ్రీమహావిష్ణువు చేతిలో పాంచజన్యం అనే శంఖం ఉంటుంది. మహాభారత యుద్ధానికి ముందు శ్రీకృష్ణభగవానుడు పాంచజన్యాన్ని పూరిస్తాడు. అలా అధర్మం మీద యుద్ధం ప్రకటించడానికి శంఖం పూరించడం అనేది ఓ పదబంధంగా మారిపోయింది. ఇక ఆయుర్వేదం ప్రకారం శంఖాన్ని ఊదటం శరీరంలో వాత, కఫ దోషాలను సమతూకంలో ఉంచుతుంది. శ్వాసను నియంత్రించడం ద్వారా ఇది మన శరీర శక్తిని సమన్వయపరుస్తుంది. దీంతోపాటు శంఖనాదం పరిసరాలను శుద్ధిచేస్తుంది. సానుకూల శక్తి తరంగాలను ఉత్పత్తి చేసి ప్రతికూలతలను తొలగిస్తుంది.



ఆధ్యాత్మికం

# రెనే హాస్పిటల్ రోబోటిక్ మోకాలి కీలు మార్పిడి చికిత్స యంత్రం కె.టి.ఆర్ చే ఘనంగా ప్రారంభం

● లక్కీ డ్రా ద్వారా 15 మంది ఉచిత కీలు మార్పిడికి ఎంపిక







**కరీంనగర్ టౌన్, ఏప్రిల్12(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా కేంద్రం లోని రెనే హాస్పిటల్ లో ఉత్తర తెలంగాణలోనే మొట్టమొదటిసారిగా రోబోటిక్ మోకాలు కీలుమార్పిడి చికిత్సను బి.ఆర్.ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఘనంగా ప్రారంభించారు. ఆదివారం ఉదయం10.00 గం లకు రెనే హాస్పిటల్లో వాలిస్ కంపెనీకి చెందిన సుమారు ఐదు కోట్ల విలువ చేసే అత్యాధునిక రోబోటిక్ సర్జరీ యంత్రాన్ని కె. టి.ఆర్. ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కె .టి.ఆర్. మాట్లాడుతూ ఇలాంటి అత్యాధునిక వైద్య సదుపాయాలను జిల్లా కేంద్రాల్లో కూడా అందుబాటులోకి తెచ్చిన రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డా.బంగారి స్వామి ని, డా.రజనీ ప్రియదర్శిని లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ డా.బంగారి స్వామి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తన తల్లి తండులైన కీర్తి శేషులు బంగారి లక్ష్మి, మైసయ్య పేరుపై ప్రతి సంవత్సరం సుమారు యాభై లక్షల రూపాయల విలువగల సర్జరీలను తను మరియు తన సతీమణి డా.రజని ప్రియదర్శిని గారించితంగా చేయడం జరుగుతుందని అన్నారు. తను ఈ వైద్య రంగంలో ఉన్నన్ని రోజులు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తమ కుటుంబం అంతా వైద్య సేవకే అంకితం అని అన్నారు. ఈ ఉచిత లక్కీ డ్రా కార్యక్రమాన్ని యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయడం ద్వారా పూర్తి పారదర్శకంగా నిర్వహించామని అన్నారు. సుమారు 180 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వారిలో నుండి 15 మందిని ఎంపిక చేసి వారికి పూర్తి ఉచితంగా మోకాలు కీలు మార్పిడి చికిత్సను రాబోయే నెల రోజుల్లోగా నిర్వహిస్తామని అన్నారు, మిగతా వారికి అతి తక్కువ ఖర్చులో ఈ ఆపరేషన్ చేస్తామని ఈ సదవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మున్సిపల్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ సుడా చైర్మన్ జి.వి.రామకృష్ణా రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, గ్రంధాలయ సంస్థ మాజీ అధ్యక్షులు పొన్నం అనిల్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి, రఘువీర్ సింగ్, మాజీ మున్సిపల్ మేయర్ రవీందర్ సింగ్, మాజీ సుడా డైరెక్టర్ నేతి రవి వర్మ, కరీంనగర్ కార్పొరేటర్లు సరిల్ల రాజ కుమారి ప్రసాద్, సోమిడి వేణు, బండారి వేణు, కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ రెహమాన్, పీస్ కమిటీ మెంబర్ అబ్దుల్ గఫార్ లయన్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ బాధ్యులు జనార్ధన్ రెడ్డి, తుమ్మల రమేష్ రెడ్డి, జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బోయినపల్లి నర్సింగ రావు, లయన్స్ క్లబ్ నాయకులు కెప్టెన్ డా.బుర్ర మధుసూదన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మహేందర్, సురేందర్, కరీంనగర్ ఐ ఎమ్ ఏ ప్రెసిడెంట్ డా.ఆకుల శైలజ, సెక్రటరీ డా.మహేష్ బాబు, తానా ప్రెసిడెంట్ డా.అనమల్ల నరేష్, సెక్రటరీ డా.వంశీధర్ రెడ్డి , వైద్యులు డా.మహేష్ రావు డా.నిఖిల్ లక్ష్మణ్, డా.కృష్ణా రెడ్డి, డా.సంధానం, డా. తులసీరాం, డా.శ్రీనివాస్, హాస్పిటల్ నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ బాబు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్ లతో వాలిస్ కంపెనీ ప్రతినిధులు భాస్కర్, సంతోష్ లతో పాటు హాస్పిటల్ సిబ్బంది, పేషెంట్లు పాల్గొన్నారు.

## అత్యాధునిక సౌకర్యాలతోనే పోలీసింగ్ వ్యవస్థ బలోపేతం: డిజిపి బి.శివధర్ రెడ్డి

● రూ.12.29కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన ఓలీస్ క్వార్టర్స్ ప్రారంభం





**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** అత్యాధునిక సౌకర్యాలతోనే పోలీసింగ్ వ్యవస్థ బలోపేతం అవుతుందని రాష్ట్ర డిజిపి బి.శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు విచ్చేసిన ఆయనను పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు సాదరంగా పూల మొక్క అందజేసి ఆహ్వానించారు. కమిషనరేట్ సాయుధ పోలీసు సిబ్బంది గౌరవవందనం సమర్పించి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గోదావరిఖని ఐబి కాలనీలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 12.29 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన పోలీస్ క్వార్టర్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిజిపి బి.శివధర్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు సిబ్బందికి మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. మొత్తం 1 ఎసిపి హౌస్, 2 ఆరఐ క్వార్టర్స్, 4 ఆరఎసఐ క్వార్టర్స్, 12 ఎఆరఎసఐ క్వార్టర్స్‌తోపాటు హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళ్ల కోసం నివాస గృహాలను నిర్మించినట్లు వివరించారు. ఈ ఆధునిక భవనాలు పోలీసు సిబ్బందికి మెరుగైన నివాస వాతావరణాన్ని కల్పించడంతో పాటు, పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయనున్నాయని తెలిపారు. రామగుండం కమిషనరేట్ పోలీస్ ప్రజాసేవలో మరింత నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్టీజోన్-1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, టిజిపిఐసిఎస్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, పెద్దపల్లి డిసిపి బి.రామ్ రెడ్డి, మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలాం, జగిత్యాల ఎస్పి అశోక్ కుమార్, రాజన్న సిరిసిల్ల ఎస్పి మహేష్ బి గీత్, ఎసిపిలు, సిఐలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్నారు.





### వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ విప్ ఆరెపల్లి





**మానకొండూర్, ఎప్రిల్ 12(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం కొండపల్కలకు చెందిన గౌడ సంక్షేమ సంఘ నాయకుడు మల్యాల కొంరయ్య గౌడ్ కుమారుడి వివాహం చింతకుంటలోని ఎస్ఆర్ఆర్ గార్డెన్లో ఆదివారం జరిగింది. మాజీ ప్రభుత్వ విప్ ఆరెపల్లి మోహన్, గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.మాజీ సర్పంచ్లు నాగిశెట్టి రాజయ్య,నల్ల వంశీధర్ రెడ్డి, వీరారెడ్డి,రమణారెడ్డి, మల్లారెడ్డి,తోట శ్రీనివాస్,కాట కనకయ్య,మల్యాల తిరుపతి తదితరులు ఆరెపల్లితో పాటు వివాహ వేడుకలో పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణిస్తూ ఇంద్రనగర్‌కు పేరు తేవాలి: రావుల రమేష్



**తిమ్మాపూర్, ఎప్రిల్ 12(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఇంద్రనగర్ లో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల రమేష్ ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. మానసిక ఉల్లాసం,శారీరక ధృడత్వానికి క్రీడలు ఎంతో ద్రోహదపడతాయని,విద్యతో పాటు క్రీడల్లో సైతం రాణిస్తూ జిల్లా స్థాయిలో ఇంద్రనగర్ కు పేరు తేవాలని రావుల రమేష్ యువతకు సూచించారు.నాయకులు పొన్నం అనిల్ గౌడ్, నూనె సురేష్, బోయిని తిరుపతి, గ్రామ యూత్ క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు టోర్నమెంట్ లో పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన గాయత్రి కళాశాల విద్యార్థులు




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలలో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విభాగంలో జై హరీష్ 990, కే అనుశ్రీ 987, బి శ్రీహర్షిని 980, టీ వర్షిత్ 958, డి అరుణ్ తేజ 872, బైపిసి సెకండియర్ విభాగంలో సనాం మెహవీన్ 987, రణ సిఫా 966, వంశిక 951, సీఈసీ విభాగంలో వి లక్ష్మీ ప్రియ 943 మార్కులు అదేవిధంగా ప్రథమ సంవత్సరం సీఈసీ విభాగంలో 500 గాను 451 జి వర్షిత 444 సాయి చరణ్, బైపీసీ విభాగంలో కే శ్రీ వైష్ణవి 440 గాను 429 మార్కులు ఎంపీసీ విభాగంలో సాదియా 410 మార్కులతో కార్పోరేట్ కళాశాలకు దీటుగా రాష్ట్ర స్థాయి మార్పులు సాధించారు.ఈ సందర్భముగా రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన సెకండ్ ఇయర్ విద్యార్థులు జక్కం హరీష్ ఎంపీసీ, సన మహ్విన్ బైపీసీ, మాట్లాడుతూ కళాశాల అధ్యాపకుల ప్రోత్సాహంతో ఉత్తమ మార్కులు సాధించడం జరిగిందని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు అధ్యాపక బృందానికి పోషకులకు గాయత్రీ కళాశాల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ అభినందనలు తెలియజేశారు.

## నేడు శ్రీధర్ బాబు పర్యటన



**రామగిరి, ఏప్రిల్ 12(ది క్రైమ్ న్యూస్):-** మంథని నియోజకవర్గంలో తెలంగాణ ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు సోమవారం పర్యటించనున్నారు. మంథని, పట్టణంలోని శ్రీ పాద చౌక్ వద్ద ఉమ్మడి ఏపీ మాజీ స్పీకర్ శ్రీపాద రావు వర్ధంతి - సందర్భంగా శ్రీపాద రావు విగ్రహం వద్ద పూలమాల వేసి నివాళులర్పించనున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభోత్సవంతో పాటు ఉచిత మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేయనున్నారు. అలాగే మంత్రి క్యాంప్ కార్యాలయంలో శ్రీపాద రావు వర్గంతి సందర్భంగా ప్రతిమ హాస్పిటల్ వాళ్ళు నిర్వహిస్తున్న బ్లడ్ డొనేషన్ క్యాంపును మంత్రి ప్రారంభోత్సవ చేయనున్నారు. -స్కూల్ పిల్లలకు వర్ధంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు అందజేయనున్నారు. మంథని లక్ష్మీనారాయణ టెంపుల్ వద్ద 13 వార్డు సంబంధించి వార్డు కార్యాలయం ప్రారంభోత్సవం రావుల చెరువు కట్ట వద్ద శ్రీపాదరావు విగ్రహానికి పూల మాల వేయనున్నారు.టూరిజం నుంచి రూ.198 లక్షలతో రావుల నెరుపు కట్ట డెవలప్మెంట్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మంథని మున్సిపాలిటీ లోని శ్రీపాద కాలనీలోని శ్రీపాద రావు విగ్రహాన్ని ఆవిష్కరణ చేయనున్నారు. మంథని మున్సిపాలిటీ పరిధిలో ప్రాథమిక వ్యవసాయం, మార్కెట్ మంథని లోని పది కొనుగోలు కేంద్రాన్ని మంత్రి చేతులు మీదుగా ప్రారంభం చేయనున్నారు. ముత్తారం మండలంలో దేశనపల్లి శ్రీపాద రావు విగ్రహం పద్ద పూలమాలవేసి వెంకటలక్ష్మి గార్డెన్ వద్ద శ్రీపాద రావు వర్గంతి సందర్భంగా ముత్తారం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు నిర్వహించిన ఉచిత కంటి పరీక్షలు ఆపరేషన్ క్యాలపులకు సంబంధించి ఉచిత కంటి అద్దాలను మునిణీ చేసి అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొననున్నారు. మచ్చుపేట - బస్టాండ్ వద్ద శ్రీపాద చలివేంద్రాన్ని ప్రారంభోత్సవం, బేగంపేట గ్రామంలో శ్రీపాద బస్టాండ్ ను ప్రారంభోత్సవం చేయనున్నారు. రామగిరి ఐఎన్టీయూసీ శ్రీపాద భవన్ వద్ద ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికతో పాటు కమాన్ పూర్ మండలంలోని కమాన్ పూర్ లో శ్రీపాద కప్ ప్రారంభోత్సవం చేయనున్నారు. మలహార్ రావు మండలం గ్రామంలో శ్రీపాద వర్ధంతి సందర్భంగా నిర్వహించిన శ్రీపాద కప్ విజేతలకు బహుమతి ప్రధానోత్సవం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేయనున్నారు.

## ఇంటర్ ఫలితాల్లో అలుగునూరు సిఒఈ విద్యార్థినిల ప్రభంజనం



**తిమ్మాపూర్, ఎప్రిల్ 12(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరు సాంఘిక సంక్షేమ గురుకుల (సిఒఈ) విద్యార్థినిలు ఆదివారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరచినట్లు ప్రిన్సిపాల్ సిహచ్. మాధవి ఒక ప్రకటనలో తెలిపారు.ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విద్యార్థిని కే.అక్షిత 468/470, మార్కులతో రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో నిలవగా జి.నందిని, ఎల్.అక్షిత ఎం.సుదీక్ష, ఎం.శైలజ, బి.అవంతిక, కె.వినీల 467 మార్కులు, 12 మంది విద్యార్థులు 466 మార్కులు, ఆరుగురు 465 మార్కులు సాధించారు.ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థినిలు కే.సౌమ్య994,బి.అక్షిత 993, బైపీసీ విద్యార్థిని జె. ప్రసన్న 988 మార్కులు సాధించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలను, జోనల్ అధికారి ప్రత్యూష, ప్రిన్సిపాల్ సిఎహెచ్.మాధవి, వైస్.ప్రిన్సిపాల్ ఆసియ సుల్తానా అభినందించగా విద్యార్థినిల ప్రతిభకు అధ్యాపకబృందాన్ని జోనల్ అధికారి ప్రత్యూష ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం...

- దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్లకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం..
- అర్హులైన అందరికీ ఇండ్లు మంజూరు చేస్తాం
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు







**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, నిరుపేదల ముఖంలో ఆనందం చూడటానికి అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ, దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం పెద్దపల్లి నియోజకవర్గంలోని ఎలిగేడు మండలం, బురహన్మియపేట గ్రామంలో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గుజ్జుల రవళి – విజేందర్ రెడ్డి, బొంగోని రమ సంపత్, గుజ్జుల లావణ్య – ప్రశాంత్ రెడ్డి లు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవంలో ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొని ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన అనంతరం రూ.10 లక్షల నిధులతో అంతర్గత సీసీ రోడ్డును ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.అనంతరం గ్రామంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలో, అనంతరం నర్సాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవంలో ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే పాల్గొని ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల పాటు పేద, మధ్యతరగతి ప్రజలను మభ్యపెట్టి ఇండ్లు ఇవ్వకుండా తీరని అన్యాయం చేసిందన్నారు. వారికి సొంత ఇంటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో ఇంటి లబ్ధిదారునికి రూ.5 లక్షల సహాయం అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని కొనియాడారు. మొదటి విడతగా మంజూరి చేసిన ఇందిరమ్మ ఇండ్లలో నిర్మాణపు పనులు చివరి దశలో ఉన్నాయని చెప్పారు. అర్హులైన అందరికీ మరొక దశలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.రైతు బీమా మాదిరిగా తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి బీమా సదుపాయాన్ని కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇట్టి పథకాన్ని జూన్ 2న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని చెప్పారు. రానున్న శాసనసభ ఎన్నికల నాటికి ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి తీరుతానని, ప్రజల ఆశీస్సులతో తాను ఆ ధీమాతో పనిచేస్తున్నట్టు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500/- రూపాయలకు గ్యాస్ సిలిండర్, సన్నరకం వడ్లకు 500 బోనస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డుల మంజూరు, కళ్యాణలక్ష్మి/షాది ముబారక్ చెక్కులు అందించడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ద్వారా ఆర్థిక సహాయం, ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాలు అమలులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులైన ఇంటర్మీడియట్ విద్యార్థులకు రెట్రో ఫిట్టేడ్ మోటరైజ్డ్ వాహనలు పంపిణితో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను చేరవేసేలా ప్రభుత్వ కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుందని రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు కలిగినా కూడా సంక్షేమం విషయంలో ఎలాంటి రాజీ లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని గుర్తు చేశారు. అయిల్ ఫాం సాగుకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలని మంచి దిగుబడి వస్తుందని తెలిపారు. వరి పంటకు మాత్రమే పరిమితం కాకుండా రైతులు బీరకాయ, దొండకాయ, కాకరకాయ, చిక్కుడుకాయ వంటి పంటలతో పంట మార్పిడి ద్వారా మంచి లాభాలు సాధిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గోపు రజిత లక్ష్మ రెడ్డి,నర్సపూర్ సర్పంచ్ వెంకటేష్ గౌడ్ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సమా రాజేశ్వర్ రెడ్డి, దుగ్యాల సంతోష్ రావు, పలు గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్‌లు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి ఆత్మగౌరవానికి చిహ్నంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం: ఎమ్మెల్యే కవ్వంపల్లి



**మానకొండూర్, ఎప్రిల్ 12(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం మద్దికుంట, పచ్చునూరు గ్రామాల్లో ఆదివారం జరిగిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తన సతీమణి వైద్యురాలు అనూరాధతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పేదోడి ఆత్మగౌరవానికి చిహ్నంగా నిలిచేలా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఆదరణ రోజురోజుకు పెరుగుతుందని, రెండో విడత ఇండ్లు మంజూరు కానున్న నేపథ్యంలో తొలి విడత ఇళ్లకు గృహప్రవేశాలు జరుపుకునేలా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం మండల కేంద్రంలో న్యాయవాది కొత్తకొండ శంకర్ నూతన గృహప్రవేశ మహోత్సవానికి ఎమ్మెల్యే సతీసమేతంగా హాజరయ్యారు. పార్టీ మండలాధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, సర్పంచ్ బుర్ర శ్రీధర్ గౌడ్,నాయకులు తాళ్ళపల్లి సంపత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మల్లయ్య గౌడ్, లక్ష్మారెడ్డి, మడుపు ప్రేమ్ కుమార్ తదితరులు ఎమ్మెల్యే వెంట గృహప్రవేశాల్లో పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యమే మోడీ ప్రభుత్వ లక్షం

### - మట్ట పవన్ రెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు



**ఇల్లందకుంట, ఏప్రిల్ 12 (ది క్రైమ్ న్యూస్):** దేశ ప్రజల ఆరోగ్యం కాపాడడమే నరేంద్ర మోడీ ప్రభుత్వ లక్ష్యం అని బిజెపి సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి అన్నారు. వేసవి కాలంలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి ముందస్తుగా పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల మట్ట పవన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. దేశ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తూ,సమయానుకూలంగా ధైర్యవంతమైన నిర్ణయాలు తీసుకుంటున్న నరేంద్ర మోడీ గారి నాయకత్వం దేశానికి అవసరం అని అన్నారు. పేద మరియు మధ్య తరగతి కుటుంబాల కష్టాలను అర్థం చేసుకుని తీసుకున్న ఈ నిర్ణయం నిజమైన ప్రజా పాలనకు నిదర్శనమని, సాధారణ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేకంగా వేసవికాలంలో ధరల భారంతో ఇబ్బందులు పడే ప్రజలకు మూడు నెలల బియ్యం ఒకేసారి అందించడం గొప్ప ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. ప్రజల అవసరాలను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవడం నరేంద్ర మోడీ గారి దూరదృష్టికి నిదర్శనమని పవన్ రెడ్డి కితాబిచ్చాడు. ప్రజల కోసం అంకితభావంతో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఇలాంటి మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాల ఆహార భద్రతను బలోపేతం చేసుకోవాలని పవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యం అవసరం

- రోడ్డు ప్రమాదాలు ఒక సామాజిక సమస్యగా మారాయి
- రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే మరణాలను గణనీయంగా తగ్గించడం అత్యంత అవసరం: రాష్ట్ర డిజిపి బి.శివధర్ రెడ్డి







**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యం అవసరమని డిజిపి బి.శివధర్ రెడ్డి అన్నారు. సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధ్యక్షతన పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో డిజిపి బి.శివధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి బి.శివధర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా కొనసాగించాలని సూచించారు. ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు ఒక సామాజిక సమస్యగా మారాయని, వాటిపై విస్తృత అవగాహన కల్పించడం అత్యవసరమని తెలిపారు. ఇందుకోసం ప్రతి నెల చివరి వారంలో నిర్వహించే అరైవ్ అలైవ్ కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని అధికారులకు పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే మరణాలను గణనీయంగా తగ్గించడం అత్యంత అవసరమని పేర్కొంటూ, ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని తెలిపారు. వేగం కన్నా ప్రాణం ముఖ్యం అనే సందేశాన్ని ప్రతి ఒక్కరికి చేరేలా చేయాలని, అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యపరచాలని ఆదేశించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్‌పై ప్రత్యేక శిక్షణలు నిర్వహించడం, సీట్‌బెల్ట్, హెల్మెట్ వినియోగాన్ని తప్పనిసరిగా అమలు చేయించడం వంటి చర్యలు చేపట్టాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాల పట్ల నిర్లక్ష్యం ప్రాణాంతక పరిణామాలకు దారితీస్తుందని హెచ్చరించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల్లో బాధితుల కుటుంబ సభ్యుల అనుభవాలు, అభిప్రాయాలను ప్రజలతో పంచుకోవడం ద్వారా అవగాహన మరింత పెరుగుతుందని సూచించారు. ప్రస్తుతం నేరాలు కొత్త రూపాలు దాల్చుతున్నాయని, నేరస్తులు టెక్నాలజీ వినియోగించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. అందువల్ల ప్రతి అధికారి సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు ప్రజల్లో కూడా అవగాహన పెంపొందించడం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్టీజోన్–1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, టిజిపిఐసిఎస్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, పెద్దపల్లి డిసిపి బి.రామ్ రెడ్డి, మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలాం, జగిత్యాల ఎస్పి అశోక్ కుమార్, రాజన్న సిరిసిల్ల ఎస్పి మహేష్ బి గీత్, ఎసిపిలు, సిఐలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

## హాలియా కమిషనర్ కుమారుని వివాహ వేడుకకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులు



**నల్గొండ ప్రతినిధి, ఏప్రిల్ 12 (ది క్రైమ్ న్యూస్):** ఇటీవల హాలియా మున్సిపాలిటీ కమిషనర్ ఏ శ్రీనివాస్ రెడ్డి కుమారుని వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మంలోని వారి స్వగృహానికి వెళ్లిన తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి గారు నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఈ వేడుకలో పాల్గొని వధూవరులకు తమ ఆశీస్సులు అందజేశారు.

## రాష్ట్ర స్థాయిలో ఆదర్శ విద్యార్థినిల ప్రతిభ



**మానకొండూర్, ఎప్రిల్ 12(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం పోచంపల్లి ఆదర్శ కళాశాలలోని ఐదుగురు విద్యార్థినిలు ఆదివారం వెలువడిన ఇండిటర్మీడియట్ ఫలితాల్లో తమ ప్రతిభను కనబరిచారు.ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపిసి విద్యార్థిని తనుజ వర్ధన 449/470,సిఈసి విద్యార్థిని సమీరా 478/500, బైపిసి విద్యార్థిని సి.హెచ్ తెజస్విని 429/440, మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభను కనబరచగా, ద్వితీయ సంవత్సరం బైపిసి విద్యార్థిని బి.రక్షిత 986/1000, సిఈసి విద్యార్థిని పి.అంజలి 983/1000 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రతిభను కనబరిచారు.రాష్ట్ర స్థాయిలో మార్కులు సాధించిన గ్రామీణ ప్రాంత విద్యార్థినిలు రక్షిత, అంజలిని కళాశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు

## కాల్వ మల్లేశంను పరామర్శించిన మాజీ మంత్రి కేటిఆర్



**తిమ్మాపూర్, ఎప్రిల్ 12(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరులో ఇటీవల మృతి చెందిన స్థానిక కార్పొరేటర్ కాల్వ మల్లేశం సోదరుడు ఇంద్రసేన్ చిన్న కర్మను ఆదివారం నిర్వహించారు.బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటిఆర్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తో కలిసి కార్యక్రమంలో పాల్గొని ఇంద్రసేన్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.కాల్వ మల్లేశంను పరామర్శించి ఇంద్రసేన్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ పార్టీ తరఫున అండగా ఉంటామని కెటిఆర్ హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, మండలాధ్యక్షుడు రావుల రమేష్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో కెటిఆర్, రసమయి వెంట కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో కేజీబీవీ విద్యార్థినిలు ఘన విజయం











**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** కాటారం మండలంలోని కస్తూర్బా గాంధీ జూనియర్ కళాశాల బాలికలు ఇంటర్ ఫలితాలలో ఘన విజయం సాధించారు మొదటి సంవత్సరం ఎంపీసీలో యం.హర్షిణి 462, డి.అనుప్రసన్న 458, మొదటిసంవత్సరం బైపీసీలో టి.సౌమ్య 398, పి.రష్మిత 382, కే.సౌమ్య 369, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో వి అశ్విత 983, పి మల్లిక 964, ద్వితీయ సంవత్సరం బైపీసీలో పి.రష్మిత 825, ఘన విజయం సాధించారు, ప్రతిభ కనబరిచి విద్యార్థి విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, పలువురు అభినందన తెలిపారు.

# పటాన్ చెరులో వ్యవసాయ మార్కెట్ కమిటీకి ఘన సన్మానం

**● మంత్రుల సమక్షంలో ప్రమాణ స్వీకారం ● సిఎస్ఆర్ నిధులపై విచారణకు డిమాండ్**





**పటాన్ చెరు,ఏప్రిల్ 12(ది క్రైమ్ న్యూస్):** పటాన్ చెరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటైన వ్యవసాయ మార్కెట్ కమిటీకి ఆదివారం ఘన సన్మాన సభ నిర్వహించారు. మార్కెట్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనరసింహ, గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి, వారికి మంత్రులు ఘన సన్మానం చేశారు. కమిటీ చైర్మన్గా శివానందం, వైస్ చైర్మన్గా రాజశేఖర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన నీలం మధు, కాంగ్రెస్ పార్టీ కష్టపడ్డ కార్యకర్తలకు అండగా నిలుస్తుందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యేపై విమర్శలు చేస్తూ, సిఎస్ఆర్ నిధులపై ఆరోపణలు చేస్తున్న వారు గత పన్నెండు సంవత్సరాల నిధుల వినియోగంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సిఎస్ఆర్ నిధుల అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలని మంత్రి వివేక్ వెంకటస్వామిని కోరారు. ఇదే సందర్భంగా నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధిపై కూడా దృష్టి సారించాలని నీలం మధు మంత్రులను విజ్ఞప్తి చేశారు. ఇస్నాపూర్ మున్సిపల్ కౌన్సిలర్లు జాతీయ రహదారి నుంచి లక్డారం--బ్యాతోల్, బ్యాతోల్--రుద్రారం రహదారుల దుస్థితిపై మంత్రికి వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన మంత్రి వివేక్ వెంకటస్వామి, అన్ని రహదారుల అభివృద్ధికి నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ముత్తంగి ఔటర్ రింగ్ రోడ్ వద్ద మంత్రి వివేక్ వెంకటస్వామికి కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, బ్లాక్ స్థాయి నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన ఆరోపణలు అర్ధం లేనివి

- ధర్మపురి తలాపున గోదావరి ఉన్న తాగునీటిని ఇవ్వలేని అసమర్ధ నేత కొప్పుల
- మీడియా సమావేశంలో మాజీ మంత్రిపై మండిపడ్డ కాంగ్రెస్ నాయకులు

**ధర్మపురి, ఎప్రిల్ 12, (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన ఆరోపణలు అర్థం లేనివని ధర్మపురి పట్టణానికి తలాపున గోదావరి ఉన్న ధర్మపురి ప్రజలకు తాగునీటిని అందించలేని అసమర్థ నేతగా కొప్పుల ఈశ్వర్ పేరు తెచ్చుకున్నారని ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఒక ఛానల్ ఇంటర్వ్యూలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై చేసిన ఆరోపణపై ఆదివారం ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనభట్ల దినేష్, గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిశాంత్ రెడ్డి, వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నియోజకవర్గంలో ఏలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. కొప్పుల ఈశ్వర్ ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన పదేళ్ల పాటు ఏలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేశారో ప్రజలకు తెలుసని అన్నారు. ధర్మపురి పట్టణానికి తాలాపున గోదావరి నది ఉన్న ధర్మపురి ప్రజలకు బుక్కెడు తాగు నీటిని అందించలేని అసమర్ధ నేతగా కొప్పుల ఈశ్వర్ పేరు తెచ్చుకున్నారని వారు అన్నారు.వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన ధర్మపురి సంస్కృతాంధ్ర కళాశాల మూతపడిన కొప్పుల ఈశ్వర్ పట్టించుకోక పోవడంతో 2023లో ఎమ్మెల్యేగా గెలిచిన ఆరు నెలల లోపు ధర్మపురిలోని కళాశాల పునరుద్ధరణకు మంత్రి లక్ష్మణ్ కుమార్ కృషి చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఇటీవల అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. టి. యు. ఎఫ్. ఐ. డిద్వారా రూ. 15 కోట్ల అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో చేపట్టిన అమృత్ పథకంలో రూ. 22 కోట్లతో ధర్మపురిలో మంచినీటి ట్యాంక్ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ప్రజల నీటి అవసరాలు తీర్చడానికి రూ. 2 కోట్లతో బోర్ వెల్స్ తవ్వించడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 25 లక్షలతో పనులు చేపట్టామని, ధర్మపురి పట్టణంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుచేసి 2026-27 విద్యా సంవత్సరం లో తరగతులు ప్రారంభించుకోవడానికి సిద్ధమవుతున్నామని అన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలని లక్ష్యంతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చోరవతో ధర్మపురి నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు వివరించారు. నియోజకవర్గంలో విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి రూ. 4.60 కోట్లతో 11 కేవీ లైన్ సమస్యకు మంత్రి గారు పరిష్కారం చూపించారని వారు అన్నారు. ప్రతి కుల సంఘానికి భవనాలు ఉండాలని రూ. రెండు కోట్లు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నిధులు కేటాయించారని, ధర్మపురి పట్టణ అభివృద్ధికి రూ.15 కోట్లు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తయిందని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. పవిత్ర గోదావరి నది కలుషితం కాకుండా ఉండాలని భావించిన మంత్రి ప్రభుత్వాన్ని ఒప్పించి సీవరేజ్ ప్లాంట్ నిర్మాణానికి రూ.7 కోట్లు కేటాయించారని,





నియోజకవర్గంలోని నిరుపేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా 3500 ఇళ్ల నిర్మాణాలను చేపట్టినట్లు వారు గుర్తు చేశారు. ధర్మపురి ఎమ్మెల్యేగా రాష్ట్ర మంత్రిగా పనిచేయడంలో కొప్పుల ఈశ్వర్ విఫలం కావడంతోనే మార్పు కోరిన ధర్మపురి నియోజకవర్గ ప్రజలు 2023లో జరిగిన ఎన్నికల్లో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని గెలిపించారని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వృధా చేయకుండా నిత్యం ప్రజల మధ్యలో ఉంటు నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి లక్ష్మణ్ కుమార్ కృషి చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంత్రి అడ్లూరి పనితీరుకు నిదర్శనం ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలు 70% స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారని, మున్సిపల్ ఎన్నికల్లో ధర్మపురి పట్టణంలో 15 స్థానాలకు 15 స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసిందని గుర్తు చేశారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలతో బీఆర్ఎస్ పార్టీ ధర్మపురిలో ఉనికి కోల్పోతుందని మంత్రి అడ్లూరిపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. ధర్మపురి నియోజకవర్గంలో కొప్పుల ఈశ్వర్ 10 ఏళ్ల పరిపాలన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రెండేళ్ల పరిపాలనపై చర్చకు సిద్ధమని అన్నారు. ఈ సమావేశంలో నాగారం సర్పంచ్ చిలుముల లక్ష్మణ్, ధర్మపురి మండల పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, పట్టణ అధ్యక్షులు చీపురిశెట్టి రాజేష్, వెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి, సుముఖ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులతో ఇంటర్ ప్రథమ ద్వీతీయ సంవత్సర ఫలితాలు

# ఫలితాల్లో అన్ని విభాగాల్లో "అల్ఫోర్స్" జయకేతనం




**కరీంనగర్ టౌన్, ఏప్రిల్12(ది క్రైమ్ న్యూస్):** నేడు ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలకు చెందిన వివిధ విభాగాల విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులను సాధించారు. సీనియర్ ఇంటర్మీడియట్ ఎం పి సి విభాగంలో 1000 మార్కులకు కె. పల్లవి 996, జి. హైంథవి 996,డి. ప్రణవి 996, వై శ్రీ నిత్య 996, రాష్ట్రములో అత్యున్నత స్థానంలో నిలిచారు.15 మంది విద్యార్థులు 995 ఆపై మార్కులు, 202 మంది విద్యార్థులు 990 ఆపైన మార్కులు సాధించడం విశేషం.సీనియర్ ఇంటర్మీడియట్ బైపిసి విభాగంలో 1000 మార్కులకు గాను అర్. వైష్ణవి 995 కె.హారిక 995,నభిలాతాహేన్ 995, ఎస్. బ్రహ్మణి 995, ఎస్ ఐశ్వర్య 995 మార్కులు సాధించి రాష్ట్రములో అగ్రగామిగా నిలవడం జరిగింది. 38 మంది విద్యార్థులు 990 అపై మార్కులు సాధించడం విశేషం. ఎం ఇ సి విభాగంలోను 1000 మార్కులకు గాను కె. మానస 988, మార్కులు సాధించారు. 970, అపై మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య 04 సి ఇ సి విభాగంలోను 1000 మార్కులకు గాను పి. బావోజ్ఞ 987 మార్కులు సాధించారు. 970 అపై మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య 18.జూనియర్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎం పి సి విభాగంలో 470 మార్కులకు గాను డి. వినిష 469,జి. అక్షర 469 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానములో నిలిచారు. 61 మంది విద్యార్థులు 468 అపై మార్కులు, 176 మంది విద్యార్థులు 467 అపై మార్కులు సాధించి అల్ఫోర్స్ ఖ్యాతిని దశదిశలా చాటారు బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను ఎస్. జాగృతి 439, ఏ. హస్విత 439, ఖాన్సా అలియా 439 జి. కావ్యశ్రీ 439 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానము సాధించడము విశేషం. 20 మంది విద్యార్థులు 438 అపై మార్కులు సాధించారు. 46 మంది విద్యార్థులు 437 అపై మార్కులు సాధించారు. 77 మంది విద్యార్థులు 436 అపై మార్కులు సాధించారు.ఎం ఇ సి . విభాగంలో 500 మార్కులకు గాను ఏమ్. మహాలక్ష్మి 493, మార్కులు, సి ఇ సి.విభాగంలో 500 మార్కులకు గాను వి. ధిక్షిత 494, అనామ్మప్రూజ్ 494 మార్కులు సాధించారు. విద్యార్థులకు అత్యుత్తమ విద్యద్వారా సంచలనాత్మక విజయాలను నమోదు చేయవచ్చని నాణ్యమైన భోధన ద్వారా అద్భుతాలు సృషించవచ్చు దానికి నిదర్శనం నేటి ఇంటర్మీడియట్ ప్రథమ ద్వీతీయ సంవత్సర ఫలితాలే అని నేను ప్రగాఢంగా విశ్వసిస్తున్నాను. ఇటివల ప్రకటించబడిన ఐ.ఐ.టి మెయిన్ ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుతంగా రాణించారని, రాబోయే నీట్, ఎమ్సెట్ ఫలితాలలో కూడ అఖండ విజయం సాధిస్తారని నా ప్రగాఢ విశ్వాసం. పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, పర్యవేక్షణ, విద్యార్థుల నిరంతర కృషి వల్ల ఇంతటి ఘనవిజయం సాధించడం జరిగింది. ఇంటర్ ఫలితాలలో అద్భుత మార్కులు సాధించిన మా ఆల్ఫోర్స్ అణిముత్యాలను వారి తల్లిదండ్రులను మన స్ఫూర్తిగా అభినందిస్తూన్నాను అని అన్నారు

# దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది

**- మాడుగుల నాగఫణి శర్మ**



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, పాశ్చాత్య సంస్కృతి ప్రభావంలో మన మూలాలను మరవకూడదని మాడుగుల నాగఫణి శర్మ సూచించారు. ఆదివారం మసీద్ బండ గ్రామంలో నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుకవి, శతావధాని మాడుగుల నాగఫణి శర్మతో కలిసి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగఫణి శర్మ మాట్లాడుతూ హిందూ ధర్మం కేవలం ఒక మతం మాత్రమే కాకుండా జీవన విధానమని పేర్కొన్నారు. "ధర్మో రక్షతి రక్షితః" అనే సూక్తిని ఉటంకిస్తూ, మనం ధర్మాన్ని రక్షిస్తే అదే మనలను రక్షిస్తుందన్నారు. రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాల్లోని విలువలను నేర్చుకుని, పండుగల అసలైన అర్థాన్ని తదుపరి తరాలకు అందించాలన్నారు. హిందువులందరూ ఐక్యంగా ఉండాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. అనంతరం రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ హిందువుల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమేనని పేర్కొన్నారు. దశాబ్దాల నిరీక్షణ తర్వాత కోట్లాది హిందువుల కల అయిన అయోధ్య రామమందిర నిర్మాణం సాకారమైందని, అది కేవలం ఒక కట్టడం కాకుండా హిందూ ఆత్మగౌరవానికి ప్రతీకమని అన్నారు. అలాగే కాశీ విశ్వనాథ్ కారిడార్, ఉజ్జయిని మహాకాల్ లోక్ వంటి ప్రాజెక్టుల ద్వారా హిందూ ధర్మ వైభవాన్ని పునరుద్ధరించడం బీజేపీ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మన ధర్మం, సంస్కృతిపై కుట్రలు జరుగుతున్నాయని, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం సమాజాన్ని విభజించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అయితే హిందువుల ఐక్యతతోనే విజయాన్ని సాధించవచ్చని, కులమతాలకు అతీతంగా అందరూ ఒకటిగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజలు కేవలం ఓటర్లుగానే కాకుండా ధర్మ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బల్దా అశోక్, పురుషోత్తం, ప్రసాద్, సందీప్ యాదవ్, శ్రీశైలం యాదవ్, అరుణ్, కరణ్ గౌడ్, సహదేవ్, హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాగేశ్వరి డిగ్రీ, పీజీ కళాశాలలో ఘనంగా అకాడమిక్ వేడుకలు





**కరీంనగర్ టౌన్,ఏప్రిల్ 12(ది క్రైమ్ న్యూస్):** వాగేశ్వరి డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థుల ప్రతిభను అకాడమిక్ వేడుకలు,కరీంనగర్ లో ఆదివారం ఘనంగా వైభవంగా నిర్వహించారు.విద్య, క్రీడలు, ఇతర విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ వేడుకలకు నిగమా ఇంజినీరింగ్ కాలేజ్ జాయింట్ సెక్రటరీ రత్న గోపాల్ రెడ్డి తో కలిసి వాగేశ్వరి విద్యాసంస్థల చైర్మన్ బి.వి.ఆర్. గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ప్రతిభావంతులైన విద్యార్థులను స్వయంగా సత్కరించి మెమెంటోలు అందజేశారు.విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాలు అందించారు. ఈ సందర్భంగా వాగేశ్వరి డిగ్రీ, పీజీ కళాశాల చైర్మన్ బి.వి.ఆర్. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ వాగేశ్వరి విద్యాసంస్థల ప్రగతిని వివరించి, విశ్వవిద్యాలయ పరిధిలో ఫలితాలు, అడ్మిషన్లు, క్రీడలు అన్ని రంగాల్లో ఈ సంస్థ అగ్రస్థానంలో నిలుస్తోందని గర్వంగా పేర్కొన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ, తరగతులకు క్రమం తప్పకుండా హాజరవుతూ తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు.ప్రతి విద్యార్థి జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, ఆ లక్ష్యాల సాధన కోసం పట్టుదలతో ముందుకు సాగాలని అన్నారు. విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా, భవిష్యత్తులో ఇతరులకు ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని సూచించారు. పెద్ద కలలు కనాలని, వాటిని నిజం చేసుకోవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు తమ లక్ష్యాలను మరువకుండా ప్రతిరోజూ కృషి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు.కాలేజ్ అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. దేవిధంగా, రత్న గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విజయానికి అవసరమైన ముఖ్యమైన విలువలను వివరించారు. లక్ష్యంపై ఏకాగ్రత, క్రమశిక్షణ స్థిరత్వం,ఈ మూడు లక్షణాలు ప్రతి విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమని తెలిపారు. కష్టకాలాల్లో కూడా నమ్మకాన్ని కోల్పోకుండా, క్రమశిక్షణతో ముందుకు సాగితేనే విజయాన్ని సాధించగలమని అన్నారు.ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల త్యాగాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమని, వారి మార్గదర్శకత్వమే విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని గుర్తు చేశారు.అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతిభా ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతూ, క్రమశిక్షణ, లక్ష్య సాధన ఉన్నత ఆశయాల వైపు ముందుకు సాగేందుకు మార్గదర్శకంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో వాగేశ్వరి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సతీష్, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ లింగమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ చైతన్య, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ నిజాం, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అల్లాన్ని నేరుగా తినలేరా..?

అయితే అల్లం పాలను తయారు చేసి తాగండి.. ఎన్నో లాభాలను పొందవచ్చు..! అల్లంను మనం నిత్యం అనేక రకాల వంటల్లో వేస్తూనే ఉంటాం. ముఖ్యంగా మసాల వంటకాల్లో అల్లాన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు. అల్లంను వేయడం వల్ల వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఆయుర్వేద ప్రకారం అల్లంలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. కనుక అల్లాన్ని నేరుగా తినమని లేదా అల్లం రసం సేవించాలని వైద్యులు సూచిస్తుంటారు. అయితే అల్లం ఘాటుగా ఉంటుంది కనుక దీన్ని కొందరు నేరుగా తినలేరు. కానీ అల్లాన్ని పాలలో వేసి మరిగించి కూడా తీసుకోవచ్చు. ఇలా తీసుకున్నా కూడా ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయి. అల్లం, పాలు కాంబినేషన్ చాలా శక్తివంతంగా పనిచేస్తుంది. ఈ మిశ్రమం అనేక లాభాలను అందిస్తుంది. అల్లం పాలను రోజూ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. పలు వ్యాధులు సైతం అవుతాయి.

# 30 ఏళ్ల వయస్సులో స్లిమ్‌గా మారాలంటే ఈ 6అలవాట్లను అలవర్చుకోండి.. ఇక మీకు తిరుగుండదంతే..



ప్రస్తుత కాలంలో అధిక బరువు సమస్య చాలామందిని వెంటాడుతోంది. అయితే, బరువు తగ్గించే ప్రయాణాన్ని ఏ వయసులోనైనా ప్రారంభించవచ్చనడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ, బరువు తగ్గే ప్రయాణంలో శరీర సామర్థ్యం కూడా మారుతుందని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. అందువల్ల, వయస్సు ప్రకారం బరువు తగ్గించే ప్రణాళికను రూపొందించడం చాలా ముఖ్యమంటున్నారు ఆరోగ్య నిపుణులు.. 30 సంవత్సరాల వయస్సులో చాలా మంది ప్రజలు ఊబకాయాన్ని కలిగి ఉంటారు. మీరు కూడా ఇందులో ఒకరిగా ఉన్నట్లయితే, జిమ్‌లో చేరే ముందు, ఖచ్చితంగా ఇక్కడ పేర్కొన్న చిట్కాలను అనుసరించండి. ఎందుకంటే ఇది శరీరాన్ని కొవ్వు రహితంగా మార్చడంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. సాధారణంగా చాలా మంది దీనిని విస్మరిస్తారు.. జిమ్‌కి వెళ్లిన తర్వాత కూడా అలాంటివారు చాలా కాలం పాటు కొవ్వుతో ఇబ్బంది పడుతున్నారు. ఒత్తిడి లేకుండా ఉండటం: 30 ఏళ్ల వయసులో టెన్షన్‌కు లోటు ఉండదు.. కానీ ఒత్తిడి మీ బరువు తగ్గించే ప్రయాణాన్ని నెమ్మదిస్తుందని అర్థం చేసుకోవడం ముఖ్యం.. తక్కువ కేలరీలు తీసుకోవడం, తీవ్రంగా వ్యాయామం చేయడం ద్వారా మీరు ఎంత ప్రయత్నించినా బరువు తగ్గరు.. ఈ క్రమంలో తరచూ ఒత్తిడికి గురైతే, బరువు తగ్గడం కూడా కష్టమవుతుంది.. నిద్రకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి: చాలా మంది నిద్రకు ప్రాధాన్యత ఇవ్వరు. అలాంటి వారిలో నిద్రించడానికి లేదా లేవడానికి ఎటువంటి నిర్ణీత సమయం ఉండదు. అంతేకాకుండా 6-7 గంటలు తగినంత నిద్రపోతున్నారా లేదా అనే దానిపై శ్రద్ధ చూపరు. నిద్రలేమి ఊబకాయంతో సహా అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో మీరు తగినంత సేపు నిద్రపోవడం చాలా ముఖ్యం.. చక్కెర, డైట్ సోడా, ఆల్కహాల్‌కు దూరంగా ఉండండి: 30 సంవత్సరాల వయస్సులో చాలా మంది ప్రజలు చక్కెర, డైట్ సోడా, ఆల్కహాల్ వంటి మత్తు పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకోవడం ప్రారంభిస్తారు. అటువంటి పరిస్థితిలో, బరువు తగ్గడం చాలా కష్టం అవుతుంది. ఎందుకంటే ఇవన్నీ శరీరంలో కొవ్వును పెంచడానికి పని చేస్తాయి. డైట్ సోడాను క్యాలరీ ఫ్రీ డ్రింక్ అని పిలిచినప్పటికీ, దానికి జోడించిన కృత్రిమ స్వీటెనర్ ఆరోగ్యానికి హానికరం.. జంక్ ఫుడ్స్ కాకుండా ఇంటి ఆహారాన్ని తినండి: జంక్ ఫుడ్స్ తినే వారికి ఊబకాయం అనేది అతిపెద్ద సమస్యగా మారుతుంది. అటువంటి పరిస్థితిలో, మీరు స్థూలకాయాన్ని వదిలించుకోవాలనుకుంటే ముందుగా మీ ఆహారం నుండి జంక్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్ పూర్తిగా తొలగించండి. బదులుగా ఇంటి ఆహారాన్ని తినండి. మీకు మీరే వంట చేసుకుంటే ఈ ప్రక్రియ మీకు చికిత్స లాగా కూడా ఉంటుంది. వేగంగా తినడం, ఆకలితో ఉండటం లాంటివి చేయకండి: బరువు తగ్గడంలో ఉపవాస ప్రణాళిక ప్రయోజనకరంగా ఉంటుంది. కానీ ఇది ఆకలికి పూర్తిగా భిన్నమైనది. ఎందుకంటే ఇందులో మీరు ఆహారాన్ని పూర్తిగా వదులుకోవాల్సిన అవసరం లేదు. బదులుగా, ఇందులో మీరు ఆహారం, నాణ్యత, పరిమాణంపై శ్రద్ధ వహించాలి. మీకు ఆకలిగా అనిపించినప్పుడు మాత్రమే మీరు ఆహారం తినేలా చూసుకోవాలి.. మీ కడుపుని ఎప్పుడూ ఖాళీగా ఉంచకండి.. వేగంగా కూడా తినకండి.. ప్రొటీన్: బరువు తగ్గడానికి ప్రతి భోజనంలో ప్రోటీన్‌ను చేర్చుకోండి.. ఇది జీవక్రియను పెంచుతుంది. ఇంకా కేలరీలను బర్న్ చేయడానికి అవసరం. కండరాలు, ఎముకలను నిర్మించడంలో ప్రోటీన్ కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

## టీబీ రోగుల్లో కనిపించని దగ్గు లక్షణం.. ఆందోళ చెందుతోన్న వైద్య నిపుణులు! ఎందుకంటే..



భారత్‌తోసహా ప్రపంచవ్యాప్తంగా ప్రతీయేట క్షయవ్యాధి కేసులు గణనీయంగా నమోదవుతున్నాయి. మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల ఈ వ్యాధి వస్తుంది. వ్యాధి చాలా సందర్భాలలో ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది. అయితే కొంతమందికి కిడ్నీ, మెదడు, వెన్నెముకలో కూడా వ్యాధి వస్తుంది. అత్యంత సాధారణ లక్షణం నిరంతర దగ్గు. అందుకే మూడు వారాల పాటు దగ్గు ఉంటే టీబీ పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు కూడా సూచిస్తుంటారు. అయితే దగ్గు రాకపోయినా ఒక వ్యక్తి టీబీ బారిన పడతాడా? అనే సందేహం మీకు కలిగి ఉంటుంది. దీని గురించి వైద్య నిపుణులు ఏం చెబుతున్నారో ఇక్కడ తెలుసుకుందాం.. చాలా మంది టీబీ రోగుల్లో దగ్గు వంటి లక్షణాలు కనిపించవని తాజా పరిశోధనలో వెల్లడైంది. ది లాన్సెట్ ఇన్ఫెక్షియస్ డిసీజెస్‌లో ప్రచురించబడిన పరిశోధన ప్రకారం.. ఆసియాలో తో బాధపడుతున్న వారిలో 80 శాతం మందిలో దగ్గు లక్షణాలు లేవని పేర్కొంది. శాస్త్రవేత్తల బృందం నిర్వహించిన ఈ అధ్యయనంలో చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చే టిబి రోగులలో నిరంతర దగ్గు వంటి లక్షణాలు చాలా అరుదుగా కనిపిస్తాయట నిజానికి, టీబీ రోగుల్లో దగ్గు లక్షణాలు లేకపోవడం ఆందోళన కలిగించే అంశం అని పరిశోధకులు అంటున్నారు. దగ్గు వంటి ప్రధాన లక్షణాలు రోగులలో ఎందుకు కనిపించవు అనే విషయంపై పరిశోధకులు మరింత కృషి చేయాలని నిపుణులు అంటున్నారు. లేడీ హార్డింజ్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగంలో హెచ్‌ఓడి ప్రొఫెసర్ డాక్టర్ ఎల్‌హెచ్ ఘోటేకర్ మాట్లాడుతూ.. టీబీ రోగులలో నిరంతర దగ్గు చాలా ముఖ్యమైన లక్షణం. ఇక వేళ రోగిలో దగ్గు కనిపించకపోతే టీబీ వ్యాధిని సకాలంలో గుర్తించడంలో బాధితులు విఫలం అవుతారు. బాధితుల్లో దగ్గు లక్షణాలు కనిపించకపోవడం అనే విషయంపై పరిశోధకులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఈ లక్షణాలు కనిపించకపోతే టీబీని గుర్తించడంలో మరింత జాప్యం జరుగుతుంది. దీనివల్ల వ్యాధి తీవ్రత పెరుగుతూనే ఉంటుంది. ఫలితంగా ఇతర అవయవాలకు కూడా టీబీ వ్యాపించే ప్రమాదం ఉంది. ఇది మరణానికి దారి తీసే అవకాశం ఉంది. అటువంటి పరిస్థితుల్లో ఇతర లక్షణాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం చాలా అవసరం. దగ్గు కాకుండా టీబీ వ్యాధిగ్రస్తుల్లో కనిపించే ఇతర ఈ లక్షణాలు ఏవంటే.. టీబీ ప్రధాన లక్షణాలు ఏవంటే.. బరువు వేగంగా తగ్గిపోవడం, రాత్రి వేళల్లో చెమటలు, ఎప్పుడూ అలసిపోతూ ఉండటం, ఛాతి నొప్పి శ్లేష్మం, రక్తంతో దగ్గు.

## క్యాన్సర్ నుంచి కోలుకున్న తర్వాత మళ్లీ మళ్లీ ఎందుకు తిరగబెడుతోంది..? దీనిని అడ్డుకోలేమా..

క్యాన్సర్ అత్యంత ప్రమాదకరమైన వ్యాధి. ఈ వ్యాధి శరీరాన్ని గుల్ల చేస్తుంది. చికిత్స కూడా అదే స్థాయిలో తీవ్ర వేధనకు గురి చేస్తుంది. అయితే రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్.. వంటి సందర్భాల్లో చికిత్స విజయవంతంగా పూర్తైన తర్వాత.. పూర్తిగా కోలుకుంటారు. కానీ 25 ఏళ్లు, 30 ఏళ్ల తర్వాత మళ్లీ క్యాన్సర్ బయటపడుతుంది. ఇలాంటి వారి జీవితాల్లో క్యాన్సర్ మరోసారి విధ్వంసం సృష్టించింది. దీంతో క్యాన్సర్ చికిత్స తర్వాత, ఈ వ్యాధి మళ్లీ మళ్లీ ఎందుకు పునరావృతమవుతుంది? అనే ప్రశ్న ప్రతి ఒక్కరినీ వేధిస్తోంది. అనారోగ్యకరమైన జీవనశైలి కారణంగా, గత కొన్ని దశాబ్దాలుగా క్యాన్సర్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. గతంతో పోల్చితే ఈ వ్యాధి గురించి ప్రజలు ప్రస్తుతం మరింత అవగాహనతో ఉన్నారు. అందువల్ల సకాలంలో రెగ్యులర్ చెకప్‌ల కారణంగా ఎక్కువ కేసులు గుర్తించి చికిత్స తీసుకుంటున్నారు. చాలా మంది క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించ గలుగుతున్నారు. చికిత్స చేయించుకున్న తర్వాత ప్రజలు క్యాన్సర్ నుంచి విముక్తి పొందుతున్నారు. అయితే ఒకసారి క్యాన్సర్ నయమైన తర్వాత, అది ఇతర అవయవాలలో అభివృద్ధి చెందడం లేదంటే అదే భాగంలో తిరిగి విజృంభించడం వంటివి ఎందుకు జరుగుతాయో.. అందుకు కారణం ఏమోటో ఇక్కడ తెలుసుకుందాం.. నిపుణులు ఏమంటారు? క్యాన్సర్ వెనుక కారణం కణాల అనియంత్రిత పెరుగుదల. దీని వెనుక మన అనారోగ్య జీవనశైలి, అధిక ధూమపానం, ఇతర కారణాలు ఉన్నాయి. కానీ చాలా సందర్భాలలో క్యాన్సర్ నయమైతే, అది శరీరంలోని ఇతర భాగాలలో మళ్లీ సంభవిస్తుందని డాక్టర్ అజయ్ కుమార్ చెబుతున్నారు. క్యాన్సర్ మళ్లీ ఎందుకు వస్తుంది? క్యాన్సర్ అనేది ఒక ప్రమాదకరమైన వ్యాధి. ఇది చాలా సందర్భాలలో నయమైన తర్వాత మళ్లీ వస్తుంది. నేడు, క్యాన్సర్ చికిత్సకు అనేక చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఇవి క్యాన్సర్‌ను నయం చేస్తాయి. అయితే క్యాన్సర్ పునరావృతానికి మాత్రం అనేక కారణాలు కారణమవుతాయి. పునరావృతమయ్యే క్యాన్సర్ వెనుక ఉన్న అతి పెద్ద కారణం అనారోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం. ఒకసారి నయమైన తర్వాత రోగి మళ్లీ తన పాత అనారోగ్య అలవాట్లను అనుసరించడం ప్రారంభిస్తే క్యాన్సర్ పునరావృతమయ్యే ప్రమాదం పెరుగుతుంది. అధిక ధూమపానం, పొగాకు వినియోగం కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. క్యాన్సర్ నయమైన తర్వాత, మళ్లీ వీటిని తీసుకునే వారికి మళ్లీ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. అనేక సందర్భాల్లో, కుటుంబ చరిత్ర కూడా క్యాన్సర్ పునరావృతానికి కారణం అవుతుంది. శరీరంలో క్యాన్సర్ కణాలు మిగిలి ఉండటం వల్ల మళ్లీ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. కొన్నిసార్లు చికిత్స చేసినప్పటికీ కొన్ని క్యాన్సర్ కణాలు శరీరంలో చురుకుగా ఉండి మళ్లీ క్యాన్సర్‌గా మారుతాయి. ఈ కణాలు శరీరంలోని ఇతర భాగాలలో కూడా అభివృద్ధి చెంది క్యాన్సర్‌కు కారణం అవుతాయి. మహిళల్లో చిన్న వయసులోనే గర్భనిరోధక మాత్రలు తీసుకోవడం వల్ల భవిష్యత్తులో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. నేటి కల్తీ యుగంలో, క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచే అనేక అంశాలు ఉన్నాయి. క్యాన్సర్‌ను గుర్తించడానికి స్కాన్ చేసుకోవాలి. క్యాన్సర్ నయమైన తర్వాత, వైద్యులు మొత్తం శరీరాన్ని స్కాన్ చేయకపోతే మళ్లీ క్యాన్సర్ ప్రమాదం పొంచి ఉండే ప్రమాదం ఉంది.



## ఈ గింజలను ఇలా తింటే పొట్ట తగ్గడం ఖాయం..! బరువు తగ్గి, ఎముకలు బలంగా ఉంటాయ్..!



బరువు తగ్గడానికి చియా గింజల నీరు: బరువు తగ్గడానికి చియా గింజల నీటిని తీసుకోవచ్చు. దీని కోసం ఒక టేబుల్ స్పూన్ చియా గింజలను ఒక గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టండి. ఉదయాన్నే పరగడుపున దీన్ని సేవించండి. ఈ నీటిని రోజూ తీసుకోవడం వల్ల చాలా వరకు బరువు తగ్గవచ్చు. బరువు తగ్గడానికి చియా సీడ్స్ స్మూతీ: బరువు తగ్గడానికి చియా విత్తనాలను స్మూతీస్‌లో ఉపయోగించవచ్చు. దీని కోసం మీకు ఇష్టమైన పండ్లు, పెరుగును వేసి కలపాలి. తర్వాత ఒక చెంచా నానబెట్టిన చియా గింజలను వేసి అన్ని మిక్స్ చేయండి. దీన్ని అల్పాహారంగా తీసుకోవచ్చు. సలాడ్‌లో చియా విత్తనాలను ఉపయోగించండి : బరువు తగ్గడానికి, చియా గింజలను సలాడ్‌లో కలిపి తినవచ్చు. ఇది మీ కడుపుని ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. దీని కోసం, మీరు సలాడ్లో 1-2 స్పూన్ల చియా విత్తనాలను తినవచ్చు. కావాలనుకుంటే నిమ్మరసం, నల్ల మిరియాలు కూడా చల్లుకోవచ్చు. బరువు తగ్గడానికి చియా సీడ్స్ పుడ్డింగ్: బరువు తగ్గడానికి చియా సీడ్స్ పుడ్డింగ్ ఒక ఆరోగ్యకరమైన ఎంపిక. దీన్ని సిద్ధం చేయడానికి, ఒక టేబుల్ స్పూన్ చియా గింజలను రాత్రంతా పాలలో నానబెట్టండి. ఇందులో పండ్లు, డ్రై ఫ్రూట్స్, నట్స్ వేసి ఉదయాన్నే తీసుకుంటే తినడానికి రుచికరంగా ఉంటుంది మరియు బరువు కూడా తగ్గుతుంది. ఓట్స్, చియా విత్తనాలు: మీరు అల్పాహారంగా ఓట్స్ తింటే, మీరు చియా విత్తనాలను కూడా అందులో కలుపుకోవచ్చు. ఓట్స్‌లో చియా గింజలను వేసుకోవటం వల్ల మీ అల్పాహారం మరింత పోషకమైనదిగా మారుతుంది. ఇదిశరీరంలోని అదనపు కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది.

## అధిక రక్తపోటును ఇలా కూడా గుర్తించవచ్చు..

కానీ పరీక్షల చేయించుకున్న తర్వాత గానీ చాలా మందికి శరీరంలో అధిక రక్తపోటు ఉన్నట్లు అర్థమవుతుంది. నిజానికి మైకము, భయము, చెమట, నిద్రలేమి అధిక రక్తపోటు వంటి ప్రారంభ లక్షణాలు ద్వారా అధిక రక్తపోటును గుర్తించవచ్చంటున్నారు నిపుణులు. కానీ ఈ లక్షణాలు చాలా సాధారణం. వీటి ద్వారా మాత్రమే అధిక రక్తపోటుతో బాధపడుతున్నారా లేదా అని నిర్ధారించడం సాధ్యం కాదు. 'అమెరికన్ హార్ట్ అసోసియేషన్' ప్రకారం.. కళ్లు ఎరుపు రంగులోకి మారడం, కనుగుడ్డుపై ఎర్రటి రక్తపు ఛాయలు కనిపించడాన్ని సబ్‌కంజంక్టివల్ హెమరేజ్ అని పిలుస్తారు. ఇది అధిక రక్తపోటు హెచ్చరిక సంకేతంగా పరిగణిస్తారు. సకాలంలో చికిత్స తీసుకోకపోతే అనేక ఇతర సమస్యలు తలెత్తుతాయి. కానీ ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. డయాబెటిక్ రోగుల కంటి రంగు కూడా కొన్నిసార్లు ఎరుపు రంగులో ఉంటుంది. ఇవే లక్షణాలు అధిక రక్తపోటు ఉన్న రోగులలో కూడా కనిపిస్తాయి. ఫలితంగా, ఇది రెండు వ్యాధుల సాధారణ లక్షణంగా పరిగణిస్తుంటారు. ముఖం ఎర్రబడటం, ఎరుపు కళ్ళు అధిక రక్తపోటు ప్రారంభ సంకేతాలు. ముఖంలోని రక్తనాళాలు పల్చగా మారినప్పుడు ముఖం ఎర్రబారడం జరుగుతుంది. కాబట్టి మీరు ఈ విషయాలన్నీ గమనించినట్లయితే వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## ఈ రెండు విటమిన్లు లోపిస్తే క్యాన్సర్ ముప్పు తప్పదు.. ఆ మార్పులను తేలికగా తీసుకోవద్దు!




క్యాన్సర్ అత్యంత ప్రాణాంతక వ్యాధి. అయితే, చికిత్సలు, మందులతో క్యాన్సర్ ఆటకట్టించొచ్చు. కానీ చికిత్స ఆలస్యమైతే రోగిని రక్షించడం కష్టం. అంతేకాకుండా క్యాన్సర్ చికిత్స చాలా ఖర్చుతో కూడుకున్నది అందువల్లనే క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధిగా నేటికీ పరిగణిస్తుంటారు. ప్రస్తుతం క్యాన్సర్ చికిత్సలు, మందులు ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ చికిత్స ఆలస్యమైతే, రోగిని రక్షించడం కష్టం. ముఖ్యంగా శరీరంలో మూడు విటమిన్లు లోపిస్తే క్యాన్సర్ ముప్పు పెరుగుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. శరీరంలోని ఏ భాగంలోనైనా క్యాన్సర్ రావచ్చు. జన్యుపరమైన కారకాలు, విటమిన్లు, ఖనిజాల లోపం వల్ల కూడా క్యాన్సర్ వస్తుంది. శరీరంలో విటమిన్ సి లోపం క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. విటమిన్ సిని ఆస్కార్బిక్ ఆమ్లం అని కూడా పిలుస్తారు. శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో పాటు విటమిన్ 'సి' కొల్లాజెన్ సంశ్లేషణ, గాయాల నయం, వ్యాధుల నివారణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఈ విటమిన్ లోపం వల్ల అన్నవాహిక, కడుపు, ఊపిరితిత్తుల క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతుంది. రోగనిరోధక శక్తిని పెంచడానికి, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి విటమిన్-సి అధికంగా ఉండే ఆహారాలు (పాలు, పాల ఉత్పత్తులు, నిమ్మకాయలు, టమోటాలు, క్యారెట్లు, చింతపండు మొదలైన సిట్రస్ పండ్లు) తినాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. విటమిన్ సితోపాటు విటమిన్ ఎ కూడా క్యాన్సర్‌తో సంబంధం కలిగి ఉంటుంది. ఇది కంటి చూపుతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో, జన్యు నిర్మాణంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. విటమిన్ ఎ లోపం ఊపిరితిత్తులు, అన్నవాహిక, కడుపు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. క్యారెట్, గుమ్మడికాయ, పండిన బొప్పాయి, పాలకూర, నెయ్యి, వెన్న, కొవ్వు చేపలు, మాంసం, గుడ్లు వంటి వివిధ కూరగాయలలో విటమిన్ ఎ అధిక స్థాయిలో ఉంటుంది. కాబట్టి ఈ ఆహారాలను డైట్‌లో ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు విటమిన్ డి ఎముకల ఆరోగ్యం, రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. సాధారణంగా విటమిన్ ఎ సూర్యకాంతి నుండి లభిస్తుంది. విటమిన్ డి లోపం వల్ల రొమ్ము, ప్రోస్టేట్, కొలొరెక్టల్, ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ విటమిన్ లోపాన్ని భర్తీ చేయడానికి సూర్యరశ్మి తగిలేలా ఉండాలి. గుడ్డు సొనలు, సముద్రపు చేపలు, పండ్లను ఆహారంలో భాగంగా తీసుకోవాలి.

## ఇప్పటి మీరు ప్లాస్టిక్ బాటిళ్లలోనే నీళ్లు తాగుతున్నారా..? మీ ఆరోగ్యం అంతే సంగతి.. తస్మాత్ జాగ్రత్త..



క్యాన్సర్ వచ్చే ప్రమాదం: ప్లాస్టిక్‌ను అధికంగా ఉపయోగించడం వల్ల శరీరం దానిలోని రసాయనాలతో ప్రత్యక్ష సంబంధంలోకి వస్తుంది. దీని కారణంగా మన శరీరం అనేక వ్యాధులకు రిజర్వాయర్‌గా మారుతుంది. ప్లాస్టిక్‌లోని సీసం, కాడ్మియం, మెర్క్యురీ వంటి రసాయనాలు శరీరంలో క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. రోగనిరోధక వ్యవస్థపై ప్రభావం: ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల ప్లాస్టిక్ బాటిళ్ల నుంచి విడుదలయ్యే రసాయనాలు మన శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఇది మన రోగనిరోధక వ్యవస్థపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. రోజుల తరబడి ప్లాస్టిక్ బాటిల్స్ లో నీరు తాగుతూ ఉంటే మనిషిలోని రోగనిరోధక శక్తి సన్నగిల్లే ప్రమాదం ఉంది. కాలేయ క్యాన్సర్: ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల థాలేట్స్ అనే రసాయనాలు మన శరీరంలోకి చేరి కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది. అసలే ఇది వేసవి కాలం.. ప్లాస్టిక్ బాటిల్స్ పై ఎండ పడితే అవి మైక్రోప్లాస్టిక్ ను విడుదల చేస్తాయి. ఆ నీరు తాగితే హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది. అండాశయ క్యాన్సర్: ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల ప్లాస్టిక్‌లోని రసాయనాల వల్ల మహిళల్లో అండాశయ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ప్లాస్టిక్ బాటిల్‌కు ఎండ తగిలితే..డయాక్సిన్ లాంటి విషపదార్థాలు నీటిలో కలుస్తాయి. ఆ నీరు తాగడం వల్ల బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా పొంచివుంది. ప్లాస్టిక్ బాటిల్‌తో ఇన్ని అనార్థలను ఎదుర్కొకక తప్పదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే ప్లాస్టిక్ బాటిళ్లకు ప్రత్యామ్నాయంగా రాగి బాటిల్స్,ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న స్టీల్, మట్టి, వెదురు బాటిల్స్ వంటివి వాడితే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. తప్పనిసరిగా ప్లాస్టిక్ బాటిళ్లు ఉపయోగించుకోవాల్సి వస్తే ఒకసారి మాత్రమే వినియోగించే ప్లాస్టిక్?ను వాడాలని నిపుణులు సూచిస్తున్నారు.

## చెవి నొప్పిని లైట్ తీసుకోకండి.. అది తీవ్రమైన వ్యాధి లక్షణం కావచ్చు



చెవి నొప్పి.. కంటికి కనిపించకుండా మనిషిని ముప్పుతిప్పలు పెట్టే అనారోగ్య సమస్య.. మీరు తరచుగా చెవి నొప్పి సమస్యతో ఇబ్బంది పడుతున్నారా..? మెడికల్ షాపులో లభించే ఏదో ఒక డ్రాప్స్ వేసి ఉపశమనం పొందుతున్నారా..? ఇలా చేయటం ప్రమాదం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. తరచూగా వచ్చే చెవి నొప్పిని నిర్లక్ష్యం చేయకూడదని హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే ఇది చాలా తీవ్రమైన వ్యాధులకు కారణం కావచ్చునని చెబుతున్నారు. చెవి నొప్పిని తేలికగా తీసుకుంటే, అది భవిష్యత్తులో మరింత ప్రమాదకరంగా మారుతుందని చెబుతున్నారు. చెవి నొప్పిని వదిలించుకోవడానికి ప్రజలు తరచుగా ఆయుర్వేదం లేదా, ఏదొక నొప్పి నివారణ మందులు తీసుకుంటారు. వాటివల్ల ఈ నొప్పి నయమవ్వచ్చు.. కాకపోవచ్చు. చెవి నొప్పి ఒకటి రెండు రోజులకంటే ఎక్కువ ఉంటే, దానిని నిర్లక్ష్యం చేయడం సరికాదంటున్నారు. అలాంటప్పుడు వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచిస్తున్నారు. చెవి నొప్పి సమస్య ఉన్నప్పుడు నీరు, షాంపూ చెవుల్లోకి వెళ్లకుండా చూసుకోవాలి. దీని వల్ల కూడా చెవి నొప్పి మరింత తీవ్రమవుతుంది. కాబట్టి స్నానం చేసేటప్పుడు చెవ్వుల్లో కాటన్ పెట్టుకోవడం మంచిది.



## ప్రభాస్‌తో కలిసి నా 544వ ప్రాజెక్ట్ చేయడం ఆనందంగా ఉంది

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో బాలీవుడ్ సీనియర్ నటుడు అనుపమ్ ఖేర్ భాగమయ్యారు. ఆయన నటిస్తున్న 544వ చిత్రమిది. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందంతోపాటు అనుపమ్‌ఖేర్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. “ఇండియన్ చిత్ర పరిశ్రమకు బాహుబలిగా పేరుపొందిన ప్రభాస్ కలిసి నా 544వ ప్రాజెక్ట్ చేయడం ఎంతో సంతోషంగా ఉంది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై టాలెంటెడ్ హను రాఘవపూడి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అద్భుతమైన కథ.. జీవితంలో ఇంతకంటే ఇంకేం కావాలి ఫ్రెండ్స్ జయహో” అని ట్వీట్ చేశారు. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతుంది. దీనికి ‘ఫౌజీ’ అనే టైటిల్ ప్రచారంలో ఉంది. “మీరు ఇంతవరకూ చూడని కథను చూపిస్తున్నాం. ప్రభాస్ ఉన్నారు కాబట్టి ఎన్ని అంచనాలను అయినా అది అందుకుంటుంది. ఇప్పటివరకు ఎప్పుడూ చూడని ప్రపంచంలోకి తీసుకువెళ్తుంది. ‘సీతారామం’ తర్వాత దీనిని రాయడానికే సుమారు ఏడాదికి పైగా సమయం పట్టింది. ప్రేక్షకులు తప్పకుండా సర్‌ప్రైజ్ ఫీలవుతారు” అని దర్శకుడు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఇందులో ప్రభాస్‌కు జోడీగా ఇమాన్వీ నటిస్తున్నారు.



## బ్యాగ్రౌండ్ లేకున్నా... తనదైన శైలిలో సినిమాలు...

సోషల్ మీడియాలో సినీతారల చిన్ననాటి ఫోటోస్ తెగ వైరలవుతున్న సంగతి తెలిసిందే. తాజాగా మరో హీరోయిన్ చైల్డ్ హుడ్ పిక్ నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. పైన ఫోటోలో తన తండ్రితో కలిసి ఉన్న చిన్నారి ఎవరో తెలుసా.. ? తెలుగు సినీ పరిశ్రమలో నటిగా తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఎలాంటి ఫిల్మ్ బ్యాగ్రౌండ్ లేకుండానే సినిమాల్లోకి అడుగుపెట్టి సహజ నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. తెలుగుతోపాటు తమిళంలోనూ వరుస ఆఫర్స్ అందుకుంది. ఇప్పటివరకు ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించింది. ఇటీవలే భారీ బడ్జెట్ పాన్ ఇండియా సినిమాలోనూ కీలకపాత్ర పోషించింది. ఎలాంటి పాత్రలోనైనా అవలీలగా జీవించే అందమైన హీరోయిన్. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా..? తనే హీరోయిన్ అంజలి. ఏపీకి చెందిన ఈ అమ్మాయి.. జీవా నటించిన డేర్ సినిమాతో తెరంగేట్రం చేసింది. తర్వాత 2006లో ఫోటో సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది. అయితే ఈ రెండు సినిమాలు అంజలికి అంతగా గుర్తింపు తీసుకురాలేదు. కానీ తమిళంలో సూపర్ హిట్ అయిన షాపింగ్ మాల్ సినిమాతో ఈ అమ్మడు క్రేజ్ ఒక్కసారిగా మారిపోయింది. ఆ చిత్రాన్ని తెలుగులో డబ్ చేయగా.. అదే స్థాయిలో రెస్పాన్స్ వచ్చింది. డైరెక్టర్ మురుగదాస్ తెరకెక్కించిన జర్నీ సినిమాతో మరోసారి అడియన్స్ ముందుకు వచ్చింది. ఈ రెండు సినిమాలు అంజలి కెరీర్ మలుపు తిప్పాయి. 2013లో వచ్చిన సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలో సీత పాత్రలో కనిపించింది. అంజలి.. అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది. ఆ తర్వాత అనేక చిత్రాల్లో నటించింది. గ్లామర్ షోలు కాకుండా నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాలను ఎంపిక చేసుకుంటూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. అలాగే లేడీ ఓరియెంటెడ్ చిత్రాల్లోనూ నటించి మెప్పించిన అంజలి.. ఇటీవలే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన గేమ్ ఛేంజర్ మూవీలో కీలకపాత్ర పోషించింది. డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో కియారా అద్వానీ కథానాయికగా నటించిన సంగతి తెలిసిందే.



## అతడు నన్ను ఎంతో వేధించాడు : ఐశ్వర్య రాజేష్

దక్షిణాది చిత్రపరిశ్రమలో కథానాయికగా మంచి గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ ఐశ్వర్య రాజేష్. అచ్చ తెలుగు అమ్మాయి అయినప్పటికీ కోలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ డమ్ సంపాదించుకున్న ముద్దుగుమ్మ. ఇప్పుడు సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో తెలుగులో భారీ విజయాన్ని అందుకుంది. డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో విక్టరీ వెంకటేశ్ హీరోగా నటించిన సంగతి తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఐశ్వర్య తన సినీ కెరీర్ గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. తన తల్లి నుంచి తాను ఎంతో స్ఫూర్తి పొందానని తెలిపింది. చిన్నతనంలోనే తన తండ్రి చనిపోయారని.. దీంతో అమ్మ ఒక్కరే ఎంతో కష్టపడి తమను పెంచిందని.. ఈ ప్రయాణంలో ఆమె మానసికంగా ఎన్నో ఇబ్బందులు పడిందని తెలిపింది. చిన్న వయసులోనే పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేశానని.. ఆ తర్వాత సినీరంగంలోకి అడుగుపెట్టినట్లు చెప్పుకొచ్చింది. రిలేషన్ షిప్ గురించి మాట్లాడుతూ.. లవ్ కంటే కూడా బ్రేకప్ అయినప్పుడు వచ్చే బాధ అంటే భయం. ప్రేమించే సమయం కంటే అది మిగిల్చిన బాధ నుంచి బయటకు రావడానికే ఎక్కువ సమయం తీసుకుంటాను. గతంలోనూ నేను రిలేషన్ లో ఉన్నానని తెలిపింది. సినిమాల్లోకి వచ్చిన కొత్తలో ఓ వ్యక్తిని ప్రేమించానని.. అతడు తనను ఎంతో వేధించాడని.. అంతకంటే ముందు కూడా అలాంటి ప్రేమనే చూశానని.. రిలేషన్ షిప్ లో ఎందుకు ఇలా జరుగుతుందని భయపడ్డానని.. ప్రస్తుతానికి ఎంతో సంతోషంగా ఉన్నట్లు చెప్పుకొచ్చింది.

## అనారోగ్యం వల్ల ఒక్కోసారి వైవాహిక జీవితంలో భారీ మూల్యం

### విడాకులపై సమంత కామెంట్

అక్కినేని నాగచైతన్య, సమంత 2017లో ప్రేమించి పెళ్ళి చేసుకున్న ఈ జంట... 2021లో విడాకులు తీసుకుంది. అయితే... విడాకులకు కారణాలు వీరిద్దరూ వేర్వేరుగా చెప్పడమే కొన్ని సార్లు చర్చనీయాంశం అవుతోంది. ఆ మధ్య ఓ పాడ్ కాస్ట్ లో నాగచైతన్య ‘తాను సమంత పరస్పర అంగీకారంతోనే విడాకులు తీసుకున్నామ’ని చెప్పాడు. మాకున్న వ్యక్తిగత కారణాలతో ఎవరి మార్గంలో వారు ప్రయాణం చేయాలని అనుకున్నాం. అందుకే విడాకులు తీసుకున్నాం’ అని స్పష్టం చేశాడు. తాజాగా సమంత మాత్రం విడాకులు విషయంలో వేరే వర్షన్ ను చెప్పింది. ప్రతి మనిషి మానసికంగానే కాకుండా శారీరకంగానూ ఎంతో ఆరోగ్యంగా ఉండాలి. అలా లేని పక్షంలో దాని ప్రభావం వైవాహిక జీవితం మీద పడుతుందని తెలిపింది. జీవిత భాగస్వామి ఎంత విశాల హృదయుడైనా... ఎంత మనసున్నవాడైనా... ఒక్కోసారి పార్టనర్ అనారోగ్యం కారణంగా వారి మధ్య గ్యాప్ ఏర్పడుతుందని ఇన్ డైరెక్ట్ గా చెప్పింది. లైఫ్ పార్టనర్ పట్ల మనకు ఉన్న ప్రేమను వ్యక్తం చేయడంలో ఒక్కోసారి అనారోగ్యం అడ్డుపడుతూ ఉంటుందని, దాంతో భారీ మూల్యం చెల్లించాల్సి రావొచ్చని నర్మగర్భంగా సెలవిచ్చింది. మొత్తం మీద తన అనారోగ్యమే విడాకులకు పరోక్షకారణమని చెప్పకనే సమంత చెప్పేసింది. ఇదిలా ఉంటే ఇటీవల శోభితా ధూళిపాలను వివాహం చేసుకున్న నాగచైతన్య ‘తండేల్’ విజయంతో ముందుకు సాగిపోతున్నాడు. అలానే... సమంత విడాకుల అనంతరం వెబ్ సీరిస్ మీద దృష్టి పెట్టి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుని నటిగా కొనసాగుతోంది. ప్రస్తుతం నిర్మాతగానూ తన సత్తాను చాటాలని తహతహలాడుతోంది.





## ఆ రెండు సినిమాల్లో నటించడం నా అదృష్టం : నిధిఅగర్వాల్

నిధీ అగర్వాల్ మంచి ఫామ్‌లో ఉన్నారు. సక్సెస్‌లు లేకపోయినా అవకాశాలు మాత్రం బాగానే వరిస్తున్నాయి. ఇప్పటికే ఆమె రెండు భారీ చిత్రాల్లో అగ్ర హీరోల సరసన నటిస్తోంది. ప్రస్తుతం ‘హరిహర వీరమల్లు’, ‘ది రాజాసాబ్’తో ఈ ఏడాది ప్రేక్షకులకు వినోదాన్ని అందించనుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె తన అప్‌కమింగ్ సినిమాల గురించి మాట్లాడారు. 2022లో గ్యాప్ తీసుకోవడానికి గల కారణాన్ని వివరించారు. ‘హరిహర వీరమల్లు’ లో నా పాత్ర ఇప్పటివరకు నేను చేసిన వాటిల్లో అత్యుత్తమమైనది. ఆ పాత్ర కోసం గుర్రపు స్వారీ, క్లాసికల్ డ్యాన్స్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నా. కథక్ నేర్చుకున్నాను. నా కల నిజమైంది. అదృష్టవంతురాలిని అని అనిపించింది. అలాగే హర్రర్ సినిమాలంటే గతంలో భయం ఉండేది. అందుకే ‘ది రాజా సాబ్’ చేయాలనుకున్నాను. సెట్‌లో స్క్రిప్ట్ చదువుతున్నప్పుడు కూడా అందరం నవ్వుతూనే ఉన్నాం” అని అన్నారు. సెట్‌లో విషయానికొస్తే.. పవన్ కల్యాణ్, ప్రభాస్ నన్ను ఎంతగానో ప్రోత్సహించారు. పవన్ సెట్స్‌లో ఉన్నప్పుడు ఎంతో ఏకాగ్రతతో ఉంటారు. యాక్షన్ చెప్పగానే పూర్తిగా పాత్రలోకి వెళ్లిపోతారు. చుట్టూ ఏం జరుగుతున్నా పట్టించుకోరు. ఆ సన్నివేశంపై మాత్రమే దృష్టిపెడతారు. ఈ లక్షణాన్ని నేను కూడా అలవాటు చేసుకోవాలి. ప్రభాస్ ఫన్నీ పర్సన్. ఈ రెండు సినిమాలు ప్రేక్షకుల ముందుకు ఎప్పుడు వస్తాయా అని ఆతురతగా ఎదురుచూస్తున్నా” అని అన్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com